నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | www.navatelangana.com

జేఈఈ మెయిన్స్ - 2025 ఫలితాలలో ఎస్సార్ ప్రభంజనం

నవతెలంగాణ-నయీంనగర్



దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్-2025 సెషన్-1 యందు సోమవారం వెలువడిన ఫలితాలలో ఎస్.ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ జెఈఈ(మెయిన్-2025) సెషన్-1 లో వల్లాల నాగ సిద్దార్థ 99.97% సాధించి ఎస్.ఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. తాడిపర్తి తేజాస్ ఉద్భవ్ రెడ్డి 99.83% , మారం రాజవర్షిత్ రెడ్డి 99.81%, దిడ్డి ప్రజ్వల్ కుమార్ 99.77% సాధించి ఎస్ఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. 99.77%, 99.66%, 99.66%,99.66%, 99.60%, 99.58%, 99.58% తో పాటు దాదాపు 25 మంది విద్యార్థులు 99 పర్సంట్ పైగా సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్.ఆర్ ద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి భవిష్యత్లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు.

ఓంకార్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- ఎంసీపీఐ జాతీయ నాయకుడు చందర్ రావు
- కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



హనుమకొండ బాల సముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం పక్కన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.50కోట్ల నిధులతో ఓంకార్ విజ్ఞాన కేంద్రాన్ని, కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ జాతీయ నాయకుడు మోర్తాల చందర్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎంసీపీఐ నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈసందర్భంగా మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ నగరం నడి ఒడ్డున సుమారు 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని దక్కేలా పోరాడిన ఓంకార్ స్వాతంత్ర సమరయోధునిగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దళనాయకునిగా, ఐదుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు చేసిన సేవలను గుర్తించాలన్నారు. ఓంకార్ జీవిత కాలంలో తనకంటూ సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదని దినదినం దిగజారిపోతున్న రాజకీయ విలువల నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ఓంకార్ జీవితాన్ని భావితరాలకు స్ఫూర్తిగా అందించవలసిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐ నాయకులు సంగతి సాంబయ్య, బిట్ల సమ్మయ్య, బలుసుకుని నర్సయ్య, బాషిపాక రమేష్, మాదం తిరుపతి, తాడికొండ రవిలు పాల్గొన్నారు.

సహ చట్టం జిల్లా స్టూడెంట్ కన్వీనర్‌గా రాహుల్ నియామకం

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండలం వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఎద్దు రాహుల్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్ చొరవతో రాష్ట్ర నియామక ఇన్‌ఛార్జ్ చందమల్ల సుధాకర్ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా రాహుల్ మాట్లాడుతూ అవకాశాన్ని కల్పించిన సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ప్రెసిడెంట్ శ్యాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ ప్రశాంత్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కర్ణాకర్, నియామక ఇన్‌ఛార్జ్ సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

డయాలసిస్ చికిత్సలో.. సమగ్రత అవసరం

- సీనియర్ నెఫ్రోలజిస్ట్ డాక్టర్ నిర్మల్ పాపయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



డయాలసిస్ చికిత్సలో వేగం, సమగ్రత ఎంతో అవసరమని సీనియర్ నెఫ్రోలజిస్ట్ డాక్టర్ నిర్మల్ పాపయ్య అన్నారు. సోమవారం 3వ డివిజన్ ఆరేపల్లి సమీపంలోని అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ లో అపోలో డయాలసిస్ క్లినిక్ తన కొత్త డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ నిర్మల్ పాపయ్య మాట్లాడుతూ మూత్రపిండాల సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చునన్నారు. ఈడయాలసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అపోలో డయాలసిస్ క్లినిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భీమా పథకాల సహకారంతో సేవలు అందించడం ద్వారా ప్రతి డయాలసిస్ రోగి తగిన చికిత్స పొందేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఎస్ఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ నాయినేని సంపత్ రావు మాట్లాడుతూ తమ హాస్పటల్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో తాము భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ లిస్టల ప్రదర్శన

నవతెలంగాణ-ఖానాపురం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, మండలంలోని 20 గ్రామపంచాయతీ కార్యాలయాలలో సంబంధిత కార్యదర్శులు ఎంపీటీసీ, జడ్పీటీసీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులను మంగళవారం ప్రదర్శించారు. ప్రజలు ఓటర్ లిస్టులను సరిచూసుకొని అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి తెలుపాలని సూచించారు. 11 వ తేదీ నుండి 13వ తారీకు వరకు ఓటర్ల నుండి అభ్యంతరాలు స్వీకరించబడతాయని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ అనుమతితో 15వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టు పబ్లికేషన్ చేయబడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పృథ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శులు పులి స్రవంతి, కాసుల రాంబాబు, మహమ్మద్ హుస్సేన్, ఆఫీస్ అబార్డినేట్ వనతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి, చల్లా

నవతెలంగాణ-సంగెం



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో దొంతి ప్రదీప్ రెడ్డి-అఖిల దంపతుల పుత్రుడు విద్వాన్ రెడ్డి ప్రథమ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు మంగళవారం హాజరయ్యారు. పుట్టిన రోజు కేక్ కట్ చేయించి చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, సొల్తి భూమాత, రామస్వామి, దొంతి వేణుగోపాల్‌రెడ్డి, దిలీప్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగం గా హనుమకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ప్రాంతంలో మెప్మా వారి సహకారం తో ఏర్పాటు చేసిన లహరి చపాతి మేకింగ్ యూనిట్ ను కమిషనర్ మంగళవారం ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓం శ్రీ భద్రకాళి గ్రూపుకు చెందిన సభ్యురాళ్ల విన్నపం మేరకు చపాతి తయారీ యూనిట్ ఏర్పాటుకు మెప్మా నుండి ఆర్థికసాయం అందజేసి సహకరించడం జరిగిందని, వినియోగదారుల అవసరాలను దృష్టి లో ఉంచుకొని యూనిట్ విస్తరించుకొదలిస్తే అందుకు కావలసిన ఆర్థికసాయాన్ని బల్దియా అంది స్తుందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక ఎస్‌హెచ్‌జీలను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు దక్కేలా లోన్ లను అందజేస్తూ సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టీఎంసీ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఇక ధరల 'కిక్'

- బీర్ ధరల పెంపుతో మందుబాబుల జేబుకు చిల్లు
- ఉమ్మడి వరంగల్‌పై నెలకు రూ.15.75 కోట్ల భారం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వ బీర్‌ల ధరలను 15శాతం పెంచాలని నిర్ణయించడంతో బీర్‌ల ఎమ్మార్పీ ధరలు సగటున రూ.30 పెరుగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకు సుమారు రూ.15.75కోట్ల భారం పడనుంది. జనవరిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4లక్షల37వేల863 బీర్లను విక్రయించారు. ఉన్నతాధికారులు నిర్ణయించిన లక్ష్యాన్ని అధిగమించి బీర్ల అమ్మకాలు జరగడం గమనార్హం. 15 శాతం ధర పెంపుతో వివిధ బ్రాండ్‌ల బీర్లపై కనిష్టంగా రూ.24 నుండి గరిష్టంగా రూ.36 పెరుగుతుంది. సగటున రూ.30 ఒక్కో బీర్‌పై పెరుగుతుందన్న అంచనాతో లెక్కేస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాపై రూ.15.75 కోట్ల భారం కేవలం ఒక్క నెలలోనే పడుతుండడం గమనార్హం. ఇదిలా వుంటే రానున్న మూడు నెలలు మార్చి, ఏప్రిల్, మేలో ఎండలు తీవ్రమవుతాయి. ఇప్పటి కంటే 30-50 శాతం బీర్‌ల అమ్మకాలు పెరిగే అవకాశం లేకపోలేదు.

బీరు	ప్రస్తుత ధర	కొత్త ధర	అదనంగా పెంపు
కెఎఫ్ లైట్	150	172.5	22.5
కెఎఫ్ ప్రీమియం	160	184	24
హేవార్డ్స్	160	184	24
టూబర్గ్ లైట్	185	212.75	27.75
కెఎఫ్ అల్ట్రా	210	241.5	31.5
బడ్వైజర్ లైట్	210	241.5	31.5
కెఎఫ్ అల్ట్రా మ్యాక్స్	220	253	33
బడ్వైజర్ మాగ్నం	220	253	33
టూబర్గ్ స్ట్రాంగ్	240	276	36

గ్రేటర్ వరంగల్ నగర కార్పొరేషన్ పరిధిలో ఎక్సైజ్ శాఖకు వున్న రాంపూర్, గుండ్ల సింగారం డిపోల నుండి బీర్లు కొత్తగా ఏర్పడ్డ 6జిల్లాలకు సరఫరా అవుతాయి. గుండ్లసింగారం ఎక్సైజ్ డిపో నుండి భూపాపల్లి, మహబూబాబాద్, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలకు బీర్లను సరఫరా చేస్తారు. అదే విధంగా రాంపూర్‌లోని ఎక్సైజ్ డిపో నుండి వరంగల్ అర్బన్, జనగామ, వరంగల్ రూరల్ జిల్లాలకు బీర్‌లను సరఫరా చేస్తారు. ప్రతి రెండేళ్లకు బీర్ల ధరలను పెంచాలనే నిబంధన వుంది. ఈ మేరకు మూడేళ్ల క్రితం ధరలను పెంచారు. గుండ్లసింగారం ఎక్సైజ్ డిపో నుండి జనవరి మాసంలో 2 లక్షల 24 వేల 669 కేసుల బీర్లను విక్రయించారు. ఫిబ్రవరి మాసంలో 2 లక్షల 39 వేల 760 కేసులను విక్రయించాలని లక్ష్యంగా నిర్ణయించారు. కానీ, ప్రతినెలా లక్ష్యానికి మించి బీర్ల అమ్మకాలు జరుగుతున్నాయి. రాంపూర్ డిపోలోనే గత జనవరిలో 2 లక్షల2వేల469 బీర్‌ల కేసులకుగాను 2లక్షల13వేల194 కేసులు అమ్ముడుపోవడం గమనార్హం. ఫిబ్రవరిలో 2లక్షల17వేల911 బీర్ కేసులకుగాను ఈనెల 10వ తేదీ వరకు 68 వేల793 కేసులు విక్రయించారు.

లక్ష్యాన్ని మించి బీర్ల అమ్మకాలు

రాంపూర్ డిపో నుండి జనవరి మాసంలో 2 లక్షల 2 వేల 469 కేసులు అమ్ముడుపోవాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, 2 లక్షల 13 వేల 194 కేసులు అమ్ముడుపోయాయి. 10 వేల 725 కేసులు అదనంగా అమ్ముడుపోవడం గమనార్హం. ప్రతినెలా 10 శాతం అమ్మకాలు పెంచాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ణయించారు.

ఉత్తర్వుల కోసం ఎదురుచూపులు

బీర్ల ధరలు 15 శాతం పెంచాలని కమిషనరేట్ నుండి రావాల్సిన ఉత్తర్వులకోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. మంగళవారం రాత్రి లేదా బుధవారం ఉత్తర్వులు అందే అవకాశముంది. ఉన్నతాధికారులు నిర్దేశించిన ధరలకనుగుణంగా బీర్ల విక్రయాలను నిర్వహించనున్నారు. ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న అధికారులు మంగళవారం బీర్ల అమ్మకాలను నిలిపివేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఉత్తర్వులు అందగానే బీర్ల విక్రయాలను యధావిధిగా జరుపనున్నారు.

ఎయిర్‌పోర్ట్ ఏర్పాటైతే.. వరంగల్ అభివృద్ధి..



- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఏర్పడితే వరంగల్ జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణకై గుంటూరుపల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చిం చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్‌కి ఎయిర్ పోర్ట్ రావడం వల్ల పారి శ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ కూడా ఒక స్థానం కలిగి ఉంటుందని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్క రైతు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ సర్వేకు సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించు టకు రైతులు సహకరించాలన్నారు.అలాగే రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీకి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశిం చారు. ఈసమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీ అంబర్ కిషోర్‌ను కలిసిన దివ్యాంగులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మంగళవారం నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అజీమ్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు తోట బాబన్న ఆధ్వర్యంలో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ 2016- వికలాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలోని వికలాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అజీమ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ కేసులు వంటివి కొన్నిచోట్ల జరుగుతున్నాయని, ఈవిషయంలో 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 2016 దివ్యాంగుల చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, దానిలో జిల్లా వికలాంగుల కమిటీ సభ్యులను కూడా భాగ స్వామ్యం చేయాలని, అదేవిధంగా 2016 దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్‌లను జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ లలో పెట్టాలని సీపీకి విన్నవించుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై.సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరాం, ఎండీ.సాధిక్ తదితరులు పాల్గొ న్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన చాంబర్ ప్రతినిధులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్, సంయుక్త కార్యదర్శి కట్కూరి నాగభూషణంలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి ఉత్పత్తిలో దేశంలోనే మూడవ స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి అయిన 45 లక్షల బెళ్ళ పత్తిలో 40లక్షల బెళ్ళ పత్తిని మద్దతు ధరతో రైతుల నుండి సీసీఐ ద్వారా కొనుగోలు చేయించి నాలుగు రోజుల వ్యవధిలోనే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ కార్డు, ఆధారిత యాప్ ద్వారా రైతుల ఖాతాలలో పత్తి డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు మేలు చేకూర్చుతూ లక్ష్యాలను చేరుకొనుటకు తమకు అన్ని విధాల తోడ్పాటు అందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సీసీఐ అధికారులకు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర విభజన తరువాత పత్తి పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తూ పత్తి నాణ్యత ప్రమాణాలు పరిరక్షించుటకు అంతర్జాతీయ స్థాయి ల్యాబ్ లేకపోవడం వలన పత్తి పరిశ్రమ పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తెలంగాణ కాటన్ అసోసియేషన్‌కు ఎకరం స్థలం కేటాయిస్తూ గతంలో తీసుకున్న ప్రభుత్వా నిర్ణయాన్ని అమలు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో గతంలో చాంబర్ ఆఫ్ కామర్స్‌కు కేటాయించిన 35 గుంటల స్థలానికి నామమాత్రపు లీజు రేటు నిర్ణయించి నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. తమ వినతులపై మంత్రి సానుకూలంగా స్పందించి మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు.



వర్ధన్నపేటలో.. హెలికాప్టర్ డిజిటల్ సర్వే..

- నక్షా ప్రాజెక్టుపై హెలికాప్టర్ ద్వారా డిజిటల్ సర్వే

నవతెలంగాణ-వర్ధన్నపేట



కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణాల అభివృద్ధి దిశలో భాగంగా వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో గల ప్రాంతాల పై మంగళవారం హెలి కాప్టర్ ద్వారా ఏరియల్ డిజిటల్ సర్వే నిర్వహించారు. రాష్ట్రంలోని చిన్న పట్టణాల అభివృద్ధి మౌళిక వసతుల కల్పనలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీనీ కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఇండియా మొత్తంలో 100 పట్టణాలకు పైగా ఎంపిక చేయడంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక చేసిన 10 మున్సిపాలిటీలలో వర్ధన్నపేట మున్సిపాలిటి సైతం పైలెట్ ప్రాజెక్టులో చోటు దక్కింది. పైలెట్ ప్రాజెక్టు క్రింద చేసే డిజిటల్ సర్వే హెలికాప్టర్ హైటెక్నాలజీ కలిగిన కెమెరాలతో ఏరియల్ భూ సర్వేలో మున్సిపాలిటీ పరిధి 41.43 కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహాలు, చెరువులు, కుంటలు, కోళ్ల ఫారాలు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు ఇతర సముదాయాలను కంప్యూటరీకరణ నిమిత్తం డిజిటల్ సర్వే నిర్వహణకు నక్షా ప్రాజెక్టు ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీలో సర్వే నిర్వహించారు.

ప్రజాసేవలో.. ఝాన్సీరెడ్డికి సాటి ఎవరూ లేరూ



- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్

నవతెలంగాణ-రాయపర్తి

దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమైన ఝాన్సీరెడ్డికి సాటి ఎవరు రాలేరని, రాజకీయ లబ్దికోసం ఝాన్సీరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, హామ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోరంత సహాయం చేసి కొండంత రాగం తీస్తూ పాలకుర్తి ప్రజల నాయకురాలు ఝాన్సీ రెడ్డిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సొంత డబ్బుతో ప్రజాసేవ చేయలేని ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇతరులతో మాట్లాడించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఎర్రబెల్లి, అతని అనుచరుల ఆగడాలను తాళలేకే పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకొని భారీ మెజారిటీతో ఝాన్సీరెడ్డి కుటుంబాన్ని గెలిపించాలని తెలిపారు.

- అవినీతికి నిలువుటద్దం ఎర్రబెల్లి..

టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి

అవినీతికి నిలువుటద్దం ఎర్రబెల్లి అనడంలో ఎలాంటి అతిశక్తి లేదని టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి అభివర్ణించారు. నాడు ఎర్రబెల్లి బతిమలాడితే బిఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. పార్టీలో చేరినప్పటి నుండి పార్టీకి రాజీనామా చేసేంత వరకు అనేక అవమానాలు చేశారని చెప్పారు. అనేక అవినీతికి పాల్పడి ప్రజాదనాన్ని కోట్ల రూపాయలను దండుకున్న ఘనత ఎర్రబెల్లికే దక్కుతుందన్నారు. శ్రీశక్తి, పంచాయతీ రాజ్, ట్రస్టుల పేరుతో అనేక అవినీతి పనులకు పాల్పడ్డాడని ఆరోపించారు. రానున్న రోజుల్లో ఎపిసోడ్ వారిగా ఎర్రబెల్లి అవినీతి బయట వేస్తానని స్పష్టం చేశారు. తదుపరి బిల్లా సుధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన సన్మానం చేశారు. తదుపరి ఏకే తండా గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలువగా తనవంతుగా రూ.45,116లు విరాళం అందచేశారు. ఈ సమావేశంలో ఈఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, భూక్య సమ్మయ్య, వల్లపు కుమార్, మచ్చ రమేష్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యా రంగానికి మొండి చేయి

ఎస్ఎఫ్ఐ నిరసన



నవతెలంగాణ - నెక్కొండ

కేంద్ర బడ్జెట్‌లోవిద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని, గత బడ్జెట్ కంటే ఈబడ్జెట్‌లో నామమాత్రంగా 0.2 శాతం మాత్రమే పెరిగిందని మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ అన్నారు. నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫెలోషిప్‌ను విడుదల చేయకుండా ఫెలోషిప్‌లకు నిధులు కేటాయించడంలేదని, ఉన్నత విద్యను పూర్తిగా అరకొర నిధులతో విద్యా రంగాన్ని ఈబడ్జెట్ ఏమాత్రం సరిపోదన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించే విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలి

- ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డు లో మంగళవారం డ్రాఫ్ట్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేయడం జరిగిందని, ఇట్టి పోలింగ్ కేంద్రాల మీద ఎలాంటి అభ్యంతరాలు ఉంటే ఈనెల 13వ తేదీ లోపు లిఖితపూర్వకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియ జేయాలని ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | www.navatelangana.com

హోదాతోపాటు బాధ్యతలు పెరుగుతాయి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీసు కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏఎస్ఐలుగా విధులు విధులు నిర్వర్తిస్తూ ఎస్ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్‌లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్‌కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పా గుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలు భంగం కలిగించే రీతిలో వ్యహరించవద్దని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

ఎంపీడీవోకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-నడికూడ

నడికూడ మండల నూతన ఎంపీడీవోగా పదోన్నతి పొందిన చేతన్ కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావుల సురేష్, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడల రమేష్, బషీకే శ్రీనివాస్, కంఠత్మకూర్ గ్రామ గుడురు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైరవిహారంతో ఇబ్బందులు



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలో వీధి శునకాలు బెడద తీవ్రంగా ఉంది. గ్రామాల్లోని పౌరులు వివిధ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుంటే సమీపంలోని కుక్కలు అరుస్తూ వారి వెంట పడడంతో భయాందోళనకు గురవుతున్నారు. వేగంగా ద్విచక్ర వాహనాల వెంబడి వేగంతో రావడం మూలాన భయభ్రాంతులకు గురవడంతో వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలపాలవుతున్నారు. వీధికుక్కల నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మినీ మేడారం జాతరకు స్పెషల్ బస్సులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు దేవతలను దర్శించుకుని వారి మొక్కులను సమర్పించుకునేందుకు బస్సులను సిద్ధం చేసినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ్‌భాను తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మహా మేడారం జరిగిన తర్వాత సంవత్సరం ఆదివాసీలు వనదేవతల పండగనిర్వహించుకుంటారు ఈ పండగే మినీ మేడారంగా ప్రసిద్ధి చెందింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 12, 13, 14న శ్రీ సమ్మక్క సారలమ్మ మినీమేడారం జాతర జరుగుతున్న సందర్భంగా వరంగల్ రీజన్ భక్తుల సౌకర్యార్థం హన్మకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడును. ఈ మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకై హనుమకొండ బస్టాండ్‌లో మేడారం బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవల కొరకై అందుబాటులో ఉంటారన్నారు. అన్ని ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో మహిళలకు ఆడపిల్లలకు మహాలక్ష్మిపథకం వర్తిస్తుందని ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామన్నారు. మేడారం జాతరకు వెళ్ళు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని అమ్మవారికి మొక్కలను చెల్లించి సురక్షితంగా వారి ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

మూడు రేట్లు అధిక ధరను చెల్లించాలి

- గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితులు



నవతెలంగాణ-పరకాల

నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులకు మార్కెట్ ధర కన్నా మూడు రేట్లు అధికంగా ధర చెల్లించాలని పరకాల భూపాలపల్లి నియోజకవర్గాల గ్రీన్ ఫీల్డ్ హైవే భూబాధితుల కమిటి కన్వీనర్, కో-కన్వీనర్ లు భూరుగుల రాం చందర్‌రెడ్డి, బొల్లురాజిరెడ్డిలు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పరకాల పట్టణంలో ఎంపి ఈటెల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో భూముల ధరలు బహిరంగ మార్కెట్లో రూ.2కోట్లకు పైగా నడుస్తుంటే నేషనల్ గ్రీన్‌పార్క్ హైవే పేరుతో భూ సేకరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రూ.2లక్షల నుంచి రూ.10లక్షల వరకు మాత్రమే చెల్లించడం దారుణమన్నారు. ఈ విషయంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు గత నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వ భూ సేకరణ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతున్నప్పటికీ తమ సమస్యను ఏ ఒక్కరు కూడా పార్లమెంట్ వరకు తీసుకపోయిన సందర్భాలు లేవన్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితుల నష్టపరిహారాన్ని బహిరంగ మార్కెట్ కన్నా మూడు రేట్లు అధికంగా చెల్లించాలని పార్లమెంట్లో ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈటల రాజేందర్ కు పాలాభిషేకం చేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ స్పందించి గ్రీన్ ఫీల్డ్ హైవే భూబాధితులకు మార్కెట్ విలువకన్నా మూడు రేట్లు అధికంగా ధర చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులు సతీష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పాత బీర్లకు కొత్త ధరలు

- మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-కమలాపూర్

మద్యం వ్యాపారులు అక్రమంగా ధరలు పెంచి విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మా త్రం చోద్యం చూస్తున్నారని స్థానిక మద్యం ప్రియులు, ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మండలంలోని మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కుతూ పాత ఎమ్మార్పీ స్టాక్‌కి కొత్త ధరలు విధించి, ఒక్కో బీర్ బాటిల్‌పై రూ.50లు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పాత స్టాక్‌ను కొత్త రేటుకు అమ్మకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, స్థానిక మద్యం వ్యాపారులు వాటిని పట్టించుకోవడం లేదు. అధిక ధరలపై మందుబాబులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత బీర్‌కి కొత్త ధరలు ఎలా ఇది అధికారులకు తెలియదా? ఎవరైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని బాహాటంగానే పలువురు ఆరోపిస్తున్నారు. మండల ప్రజలు అధిక ధరలపై అమ్ముతున్న షాపులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నియంత్రణ లేనట్లయితే మరింత ధరలు పెంచిఅమ్ముతారని మద్యం బాబుల జేబులు మరింత చేసే అవకాశాలు లేకపోలేదు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలకు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్ర జలు కోరుతున్నారు.

మోడల్ ఇందిరమ్మ ఇల్లుకు మార్కింగ్

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందజేయనున్న ఇందిర్మ ఇల్లు నమూన కోసం మంగళవారం ఎంపీడీఓ ఫణిచంద్ర ముగ్గు పోయించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు ఇందిరమ్మ ఇల్లు నమూన ఇల్లును త్వరలో పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నరేందర్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వేలేరు

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి హాస్టల్ నిద్రచేసారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల, కళాశాలలోని వంటగది, టాయిలెట్స్, తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని హాస్టల్లో విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని గురుకుల సిబ్బందిని ఆదేశించారు.




- వేలేరు గురుకులంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి హాస్టల్ నిద్ర

వసతి గృహంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి హాస్టల్ నిద్ర చేశారు. ఆయన వెంట పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్, మండల విద్యాశాఖఅధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి, నాయబ్ తహశీల్దార్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలి




నవతెలంగాణ-ఆత్మకూరు

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ అన్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ కొరకై ప్రత్యేక అధికారులు నియమాకంతోపాటు వారికి శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఎంపీడీవో, అదనపు జిల్లాఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీపీవో హాజరై శిక్షణ పొందుతున్న అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించేందుకు 6 క్లస్టర్లుగా విభజించి 8మంది స్టేజి1 అధికా రులకు, 8మంది సహాయ అధికారులకు తోపాటు, 16 మంది అధికారులను స్టేజ్ టు అధికారులుగా నియమించినట్లు తెలిపారు. నామినేషన్లస్వీకరణ, పరిశీలన, ఎన్నికల ప్రక్రియ విధానాలపై నియమితులను అధికారులు అందరికీ శిక్షణ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల : ఎన్నికల విధులు నిర్వహి స్తున్న అధికారులు ఎన్నికల సం ఘం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలిపారు. మంగళవారం కలెక్టర్‌ఆదేశాల మేరకు జీపీ సాధారణ ఎన్నికల్లో భాగంగా పరకాల, నడికుడ మండలాల పరిధిలో నియమించబడిన స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు పరకాల రైతువేదికలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు ఆంజనేయులు, చేతన్ కుమార్‌లు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విధులు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సంఘం జారీచేసిన నియమనిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరిగినా సంబంధిత అధికా



రిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కె.రాంబాబు స్టేట్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 1 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు చేపట్ట వలసి న బాధ్యతలు వివరించారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ మండలాల స్టేజ్ 1, స్టేజ్ 2రిటర్నింగ్ అధికారులు స్టేజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికా రులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ

శాయంపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీఓ ఫణిచంద్ర అధ్యక్షతన గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్ఎస్ స్టేజి1, స్టేజి2, ఎఆర్ఎస్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల డీఎల్‌పీఓ షరోఫోద్దీన్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు పటిష్టంగ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భిక్షపతి, ట్రైనర్స్ శ్రీనివాసాస్వామీ, రాజారాం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి

- విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి
- మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



నవతెలంగాణ-నయీంనగర్

ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే ప్రయత్నం ఈ ఇంటర్మీడియట్ దశ నుండే ప్రారంభించాలని మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ లో మంగళవారం మోషన్ జూనియర్ కాలేజ్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేణుగోపాల్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలాకీలకమైందని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పే సమయం ఇంటర్మీడియట్‌లోనే ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలంటే ప్రతీవిద్యార్థి ఇప్పటినుండి క్రమశిక్షణతో, సమయపాలనతో, ప్రణాళిక బద్ధకంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ తన గేయాలతో విద్యార్థులను అలరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ బరుపాటి గోపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలపట్ల గౌరవంతో ఉండాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన చెందకుండా ఎలా ఉండాలో విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజ్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాలసురేష్, కోటా అధ్యాపకులు అనూజ్ కుమార్, సాహెయల్ కథ్యాల్, రామన్, ప్రదీప్‌పట్నాయక్, అవినాష్, సురేందర్, సుధాకర్, కాలేజీ సిబ్బంది రాజు, అరుణ్, శనిగరపు సుమన్, శశి, శివ, నాగరాజు, రవీందర్, రచ్చ కుమార్, అరుణ, శిల్ప, ధరణి, మౌనిక, అర్చన తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ చిత్రసీమ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన అదీబ్‌నజీర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ చిత్రసీమ గౌరవాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, నిర్మాత, నటుడు "అదీబ్ నజీర్" అన్నారు. మంగళవారం హనంకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ వరంగల్ కళాకారులు, టెక్నీషియన్స్ తో కలిసి నిర్మించిన 'ఇది కల కాదు' చిత్రం విశేషమైన విజయాన్నిసాధించి అంతర్జాతీయ సినీ ఉత్సవాల్లో 'ఉత్తమ చిత్రం' అవార్డును అందుకుంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును'హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, తారక రామారావు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో అదీబ్ నజీర్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆనందంతో ఈ విజయాన్ని వరంగల్ చిత్రసీమకు అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించాడు. సినిమా ప్రయాణంలో అనేక కష్టనష్టాలను ఎదుర్కొని, వరంగల్ సినీ ప్రతిభను ప్రపందానికి దాటిన అదీబ్ నజీర్ హదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలోమదుసూదన్ బషీర్ సీఈఓ, సిఎస్ఓ అకాడమీ హైదరాబాద్, సినిమా నటి మాధురి, రోజా క్రియేషన్ అధినేత అలేటి శ్యామ్, బహుబాషా కవి బిటవరం శ్రీమన్నారాయణ, మిమిక్రీఆర్టిస్ట్, షార్ట్‌ఫిల్మ్ నటులు తదితరులు పాల్గొన్నారు.



చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 1999-2000 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు తమ తోటి మిత్రులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రుడు వెల్దే భిక్షపతి మృతి చెందారు వారి కుటుంబానికి, సముద్రాల రోజా, మారేపల్లి బాబులకు ఒక్కొక్కరికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిమ్మని దేవరాజ్, కాడబోయిన రమేష్, ఆత్మకూరు కిరణ్ చారి,భయ్యా రామకృష్ణ, కంది నరేందర్ రెడ్డి, ఏదూలాపురం కిరణ్, విలసాగరపు రాజకుమార్, ముంద్రాతి రాజేష్,ఎండి షరీఫ్,ఉప్పుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కొలువులో తండ్రికి బదులు తనయుడు




నవతెలంగాణ-పరకాల

పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబ్‌ఆర్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న నేరళ్ళ విజయ్‌కుమార్ గత కొన్ని నెలలుగా విధులకు హాజరు కావడంలేదని ఆ శాఖ ఉద్యోగుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. విజయ్ కుమార్ బదులుగా అతని కుమారుడు రాజ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబంధించి 'నవ తెలంగాణ' చేసిన పరిశీలనలో అనేక విషయాలు వెలుగుచూశాయి. గత వారం రోజులుగా రాజ్ కుమార్‌ను పరిశీలించగా ఏ ఒక్కరోజు విజయ్ కుమార్ కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవు. ఈనెల ఇప్పటివరకు ఏడు పని దినాలకుగాను ఈనెల 1 తేదీ 7వ తేదీల్లో సీఎల్‌లో ఉండగా మిగతా 5 రోజులు విధుల్లో ఉన్నట్లు రిజిస్టర్‌లో నమోదైఉంది. 6న మాత్రం సీఎల్ వేసి ఉన్నప్పటికీ దానిపై విజయ్ కుమార్ విధులకు హాజరైనట్లు సంతకం చేయడం గమనార్హం. విజయ్ కుమార్ ఆఫీస్ వైపు రాకుండానే ఆఫీస్ రిజిస్టర్ లో మాత్రం హాజరు నమోదు అవుతున్న తీరు పలుఅనుమానాలకు తావిస్తోంది. ఇంతకీ విజయ్‌కుమార్ సంతకం కార్యాలయ రిజిస్టర్లో ఎవరు చేస్తున్నట్లు ? తండ్రి స్థానంలో విధులకు హాజరవుతున్న కుమారుడు చేస్తున్నట్లా..? మరెవరైనా ఉద్యోగి అతని సంతకాన్ని ఫోర్జరీ చేస్తున్నట్లా అధికారులే తేల్చాల్సి ఉంది.

నేను వివరణ ఇవ్వలేను : ఆంజనేయులు, ఎంపీడీవో పరకాల

గత కొన్నాళ్లుగా విధులకు తనకు బదులుగా కుమారుడిని కొలువుకి పంపుతున్న విజయ్‌కుమార్ విషయమై పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు వివరణ కోరగా నేనేమి వివరణ ఇవ్వలేను అంటు దాట వేశారు.

యువత లక్ష్యం వైపు సాగాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-దెస్క్

యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలని హసన్‌పర్తి ఎంపీడీవో కర్ణాకర్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ దేశభవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడువ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, హెచ్ఎం సుమాదేవి, విజయలక్ష్మి, పీడీ శీలం పార్థసారధి, వాసుదేవరావు, పూర్వపు వాలంటీర్ మండ రాజేష్, ఎన్‌వైకే ప్రోగ్రాం అధికారి దేవీలాల్, ఆఫీసు సిబ్బంది సిహెచ్.రాజేశ్వరరావుతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు.

విద్యతోనే దివ్యాంగులు శక్తివంతం కావాలి

- విశ్రాంత అధ్యాపకులు బన్న అయిలయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యతోనే దివ్యాంగులు అన్నిరంగాల్లో శక్తిమంతం కావాలని కేయూ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ అన్నారు. హన్మకొండలోని భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం- విద్యఫౌండేషన్ ఉభయ తెలుగు రాష్ట్రాల దివ్యాంగ కళాకారులచే సాంస్కృతిక ఉత్సవం-2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో, ప్రపంచంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అనేక మంది దివ్యాంగులు అత్యుత్తమ సేవలందించారని తెలిపారు.

స్టీఫెన్ హాకింగ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని వికలాంగులు మానసిక స్థైర్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ప్రపంచంలో వస్తున్న అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా మహేందర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు, తెలుగు రాష్ట్రాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్ గ్రామస్తుల హైలెవెల్ వంతెన మరమ్మత్తు నిరీక్షణకు తెరపడనుంది. 163వ జాతీయ రహదారి హైదరాబాద్ నుండి వరంగల్, ఆత్మకూరు మండలంలోని కటక్షాపూర్ గ్రామం మీదుగా ఛతీస్‌గడ్‌లోని భూపాలపట్నంకి వెళ్తుంది. కాగా మండలంలోని కటాక్షపూర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై లోలెవెల్ వంతెన ఉన్నకారణంగా వర్షా కాలంలో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలిగేది. కొన్నేళ్లుగా కటాక్షపూర్ పెద్ద చెరువు వర్షాకాలంలో 4/5 ఫీట్లు నీటిఉధృతితో మత్తడి పడడంతో జాతీయ రహదారిని నాలుగు,ఐదు రోజుల పాటు పూర్తిగా మూసివేయడం జరిగేది. ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతుండడంతో జాతీయ రహదారిపై ప్రయాణీకులు అలాగే కటాక్షపూర్, మహమ్మద్‌గౌస్‌పల్లి, నేరేడుపల్లి, సింగారం , చెరువు చుట్టూ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇక జాతీయ రహదారి ప్రయాణికుల తో పాటు చెరువు చుట్టూ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో ఏర్పడే ఇబ్బంది తొలగలున్నాయి. జాతీయ రహదారి నిర్మాణ పనులను కొనసాగిస్తున్న వద్ది ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ కటాక్షపూర్ వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణానికి భారీ యంత్రాలతో పనులు ప్రారంభించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం : ఏఈ

కటక్షాపూర్ వద్ద 163 వ జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం కావడం వాస్తవమే , ఆలస్యానికి గల కారణం కటక్షపూర్ నుండి ప్రగతి సింగారానికి వెళ్లే డబుల్ రోడ్డు కు జాతీయ రహదారిని కనెక్టివిటీ కై రోడ్డు నిర్మాణ అనుమతులు రాలేనందున ఆలస్యం జరిగింది. కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం కోరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి రోడ్డు కనెక్టివిటీకి అనుమతి లభించిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాం, నాలుగు వరసల హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాల్సి ఉండగా ఈ సంవత్సరం జులై వరకు రెండు వరుసల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. మిగతా రెండు వరుసల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వర్షాకాలం అనంతరం నిర్మాణం చేపడుతాం.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం ఫిబ్రవరి 12, 2025

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-టేకుమట్ల

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసు కున్న సంఘటన టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వెలిశాలకు చెందిన చింతల రవి(48) కొన్నేండ్లుగా హెూటల్ నడు పుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం భార్య సునిత మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇద్దరిపై గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ఇద్దరిని సద్దుమనిగించారు. నాలుగు రోజుల క్రితం మళ్లీ వివాదం తలెత్తడంతో భార్య భర్తను వదిలి పుట్టింటికి వెళ్ళింది. దీంతో రవి మనస్థాపానికి గురై బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం గ్రామానికి చెందిన ఓ యువకుడు బహిర్భూమికి వెళ్లగా బావిలో అతని మృతదేహం లభించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బిట్స్ విద్యార్థినికి నాట్య మంజరి అవార్డు

- అభినందించిన ప్రిన్సిపాల్ కె.రజనీకాంత్

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని నాట్య కళా మంజరి అవార్డును పొందింది. ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి చెందిన విద్యార్థిని ఇ వినూత్న కర్ణాటకలో శ్రీశాంతి కృష్ణ సేవా సమితి నిర్వహించిన నాట్య పోటీలలో పాల్గొని నాట్య కళా మంజరి అవార్డును పొందారు. అవార్డు పొందిన విద్యార్థిని వినూత్నకు పాఠశాల యాజమాన్యం మంగళవారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజినీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ ఫీల్డ్ హైవే భూములను పరిశీలన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలోని ఇస్సీపేట, రంగాపురం గ్రామాల రైతులతో మాట్లాడారు. నాగ్‌పూర్ నుండి విజయవాడ వరకు నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూసేకరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఇస్సిపేట, రంగాపూర్, మేదరమెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలో సుమారు8.78 కిలో మీటర్ల రైతులనుండి భూసేకరణ చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు. రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా కృషి చేస్తానని తెలిపారు. నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏడీ సునీల్, ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునీత, అర్ఐ సురేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీ, పీహెచ్‌సీ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలనను కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రోగుల హాజరు రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసి, వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచిం చారు. అత్యవసర సమయాలలో ఉపయోగించే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటగది, డైనింగ్ హాల్, మధ్యాహ్నం భోజననంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునిత, ఎంపీడీఓ హుస్సేన్, ప్రిన్సిపాల్ శారద, ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి, ఆర్ఐ సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి
డీఆర్‌డీఓ పీడీ నరేష్

నవతెలంగాణ గణపురం

మహిళలు ఆహారం, ఆరోగ్యం, పోషణ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని డీఆర్‌డీఓ పీడీ నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ సుచరిత మాట్లాడుతూ... మహిళలు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్యం కోసం జాగ్రత్త లు, శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఎం ఇమామ్, సీసీలు బాబా, శకుంతల, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లె ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు స్ట్రీట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పోలారం, అంకుశాపూర్ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ కు చెందిన స్ట్రీట్ సోషల్ సర్వీసెస్ ఉపాధ్యక్షులు ముంజేశ్వరి కళ్యాణ్ సేవలు అభినందనీయమన్నారు. దాతలు కూడా సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, జీ సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ రేంజ్ అడవుల్లో పులి సంచారం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్ మధ్య నస్తూరుపల్లి అడవుల్లో పెద్దపులి సంచారం కలకలం రేపింది. మహాదేవపూర్ రేంజ్ పరిధి అడవుల్లో పెద్దపులి సంచరించినట్లు అధికారులు గుర్తించారు. పలుచోట్ల పెద్దపులి అడుగులు కనిపించడంతో ప్రజలు భయాందోళనల వ్యక్తం చేస్తున్నారు. కాటారం మండల పరిధిలోని నస్తూరుపల్లి గ్రామానికి చెందిన వెంకటి అనే వ్యక్తి తన పశువుల కోసం అడవిలోకి వెళ్లి వస్తుండగా.. మహాదేవ పూర్ రేంజ్‌లో పెద్దపులి కనిపించిందని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. డిప్యూటీ రేంజర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది అడవుల్లోకి వెళ్లి పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పలు చోట్ల పులి పాద ముద్రలు కనిపించాయి. దీంతో పులి ఎప్పుడు వచ్చింది, ఎటు వెళ్లిందని అటవీ శాఖ అధికారులు అన్వేషిస్తున్నారు. ప్రజలు అడవుల్లోకి వెళ్లొద్దని సూచిస్తూ సమీప గ్రామాల్లో చాటింపు చేయిస్తున్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి పీహెచ్‌సీ డాక్టర్ కళ్యాణి ఆదేశా నుసారం పలిమెల మండలంలోని ఫంకెన గ్రామ కస్తూర్బాగాంధీ బాలకా విద్యా లయంలో విద్యార్థినులకు కుష్టు వ్యాధి నిర్మూళనపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజీ సత్యనారా యణ, హెల్త్ అసిస్టెంట్ బ్యూలా, ఏఎన్ఎం, ఉపాధ్యాయునులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నెమళ్ళగుట్ట సమ్మక్క జాతర

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని జబ్బోనిగూడెం గ్రామ శివారులో నెమల్లగుట్టపై ఉన్న సమ్మక్క సారలమ్మ నాగులమ్మ జాతర మంగళవారం నుండి ప్రారంభమైంది. ఆలయ ప్రధాన అర్చకుడు కుంట్ల నరేష్ ఆధ్వర్యంలో మండే మెలుగు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. జాతర పరిసరాలను శుభ్రం చేసి పూజా సామాగ్రిని శుద్ధిచేశారు. అనంతరం పూజారులు వడ్డెలు గ్రామ దేవతలను ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలైన కోమటిపల్లి బిక్షంపేట, బోరునరసాపురం, మంగపేట, కమలాపురం గ్రామాల నుండి ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

నేటి నుంచి మినీ మేడారం జాతర

- 20లక్షలకు పైగా రానున్న సందర్శకులు
- సకల సౌకర్యాల కల్పన
- ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ దివాకర
- పటిష్ట భద్రత చర్యలు : జిల్లా ఎస్పీ శబరిష్

నవతెలంగాణ-తాడ్వాయి









ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో రెండేండ్లకోసారి నిర్వహించే మేడారం మహా జాతర మధ్యలో మినీ మేడారం జాతర నిర్వహించడం ఆనవాయితీ. 2024లో మేడారం మహా జాతర పూర్తవడంతో ఈ సంవత్సరం ఫిబ్రవరి 12 నుండి 15 వరకు మినీ జాతర జరగనున్నది. నేటి నుండి మినీ జాతర ఘట్టం మొదలు కానుంది. సమ్మక్క పుట్టిన గ్రామం బయ్యక్కపేటలో జాతర నిర్వహించడంతోపాటు ఏటూరునాగారం మండలం ఐలాపూర్ గ్రామంలోనూ, గోవిందరావు పేట మండలంలోని ప్రూట్ పారం లోను సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కొండాయిలోని గోవిందరాజులు గుడిలో, పూనుగల్లలోని పైగిడిద్దరాజుల గుడితోపాటు కన్నెపెల్లి లోని సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారులు మేడారం ఆలయానికి చేరుకొని సార్లమ్మ గద్దెను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేస్తారు. 12న సారలమ్మ వనదేవత గద్దె, 13న సమ్మక్క గద్దె శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. 14న,15న మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా నాలుగు రోజుల మినీ జాతర ఘట్టం నేటి నుండి మొదలుకానుంది. సుమారు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాంగణంలో నిరంతరం విద్యుత్ సరఫరా, 24 గంటల వైద్య సేవలు, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్ల, మేడారం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణతోపాటు శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీస్ శాఖ దృష్టి సారించింది. హనుమకొండ బస్టాండ్ నుండి నిరంతరం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ జంపన్న వాగు, గద్దెలు, వాచ్ టవర్ మూడు ప్రాంతాలలో తప్పిపోయిన వ్యక్తుల వివరాల సేకరణకు ఏర్పాట్లు చేశారు.

మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ తెలిపారు. గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టామని అన్నారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించినట్టుచెప్పారు. చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు.

100మంది బందోబస్తు

మినీ మేడారం జాతర సందర్భంగా పోలీసు శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిశ్ తెలిపారు. మంగళవారం మేడారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 1000 మందికి ఈ మినీ మేడారంలో బందోబస్తు వేయడం జరిగింద న్నారు. ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల నుంచి సిబ్బంది వచ్చారని అన్నారు. ట్రాఫిక్ కంట్రోల్‌లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ సౌ కర్యాలను ఏర్పాటు చేశామన్నారు. రోడ్లమీద పార్కింగ్ చేయకుండా బైక్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశామని అన్నారు. డ్రోన్‌ల ద్వారా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మానిటరింగ్ చేస్తారన్నారు. సందర్శకుల రద్దీ దృష్ట్యా ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా నిఘా ఉంచామన్నారు. వీవీఐపీల దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టినట్టు చెప్పారు.

బీఆర్ఎస్ సత్తాచాటాలి



- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలం ఆసిరెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ గార్డెన్స్‌లో మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ది పొందడానికి కాంగ్రెస్ పథకాల పేర్లు చెప్పి పబ్బం గడుపుతోందన్నారు. రైతు భరోసా పై కాలయాపన చేస్తున్నారన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన సాగిస్తోందని అన్నారు. తమను ఎంత అణగదొక్కే ప్రయత్నం చేస్తే అంత తిరుగుబాటు చేస్తామన్నారు. మండలం నుండి అధిక స్థానంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్లకోటి, మాజీ సర్పంచులు నేరెళ్ల శ్రీనివాస్, ఉద్దమారి మహేష్, బిల్లా కంటి ఉమేందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు
సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ- ములుగు



ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా చూడాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రి య పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు రిపోర్టు పంపిం చాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రి యలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఎంపీడీఓలు, ఆర్ఓలు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ- ములుగు

పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణినితో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను విధిగా అమలు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసిజిఈ అప్పని జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సదుపాయాలు : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ- ములుగు



జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు పొందితే మౌలిక సదుపాయాలతో పాటు, ప్రజలకు ఉచిత మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాలరావు సిబ్బందికి తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ పరిధిలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వెల్నెస్ సెంటర్ పరిసరాలను పరిశీలించారు. నాటిన ఔషధ మొక్కల ను, రికార్డులను, మందుల నిల్వల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, జాతీయ కార్యక్రమాల లక్ష్యా లను 100 శాతం చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసూతులను చేయిం చాలని సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్త ఫాతి మున్నీసా , స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఈనెల 12 నుంచి 15 వరకు జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కు చెందిన చిన్నారులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీడీపీఓ ప్రేమలత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందితో ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల బాలబాలికలకు, గర్భిణి, బాలింతలకు బాలామృతం, స్నాక్స్, బాధంపాలు పంపిణీ చేశారు. మేడారంతో పాటు ఐలాపురంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల వద్ద తప్పిపోయిన భక్తులను చేర్చి బంధువులకు సమాచారం చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామ న్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆఫ్రీన్, పుష్పలతతోపాటు చైల్డ్ హెల్ప్‌లైన్ చంటి, అంగన్‌వాడీ టీచర్లు భవాని, లలిత, ఆయాలు పాల్గొన్నారు.

ఇద్దరిని బలిగొన్న వివాహేతర సంబంధం

నవతెలంగాణ -ములుగు(కన్నాయగూడెం)



వివాహేతర సంబంధం ఇద్దరి ప్రాణాలు బలితీసిన ఘటన మంగళవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి తుపాకులగూడెం (కొత్తూరు) గ్రామానికి చెందిన ఆలం స్వామి(28), అదే గ్రామానికి చెందిన ఆలం కిరణ్ భార్య అశ్విని(23)కి కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. వారం రోజుల క్రితం ఆలం స్వామి, అశ్విని ఇద్దరు కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు.అశ్విని భర్త కిరణ్ పెద్ద మనుషుల మధ్య పంచాయతీ పెట్టి ఆలం స్వామి వద్ద రూ.3లక్షలు పొందే విధంగా ఒప్పందం కుదుర్చారు.డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయగా ఇద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. వారిని గమనించిన కుటుంబీకులు ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మతిచెం దారు. ఆలం స్వామి తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆత్మహత్యలు చేసుకుంటాం : బిల్ట్ కార్మికులు

నవతెలంగాణ-మంగపేట



కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిల్ట్ యాజమాన్యం స్పందించే వరకు ఐటిసి యాజమాన్యం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని అలా కాదని కార్మికుల అభిమతానికి వ్యతిరేకంగా ఏవైనా నిర్ణయాలు తీసుకుంటే బిల్ట్ ప్రధాన గేటు ముందు కుటుంబాలతో సహా ఆత్మహత్యలు చేసుకుంటామని కార్మికులు ఐటీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మికులు బత్తుల వెంకటనారాయణ, గూడ యాదగిరి, గుల్లగట్టు విజయ రావు మాట్లాడారు. కర్మాగారాన్ని మూసివేసి యాజమాన్యం కార్మికులను కోలుకోలేని దెబ్బ కొట్టడమే గాక జేఏసీ నాయకులతో కుమ్మక్కై న్యాయంగా దక్కవలసిన గ్రాడ్యువిటీ బకాయి జీతాలను రాకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. కార్మికులకు దక్కవలసిన లక్షల రూపాయలను జేఏసీ నాయకులు యాజమాన్యం కలిసి పంచుకుని తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం చేయాలని ఆ నాయకుల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగిన పట్టించుకోలేదని ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కూడా పరిస్థితి అలాగే ఉందని వాపోయారు. జేఏసీ నాయకులైన రామ చందర్ రవిమూర్తి, బిల్ట్ డీజీఎం గా పనిచేసిన కేశవరెడ్డి కోర్టులో కేసులు వేసిన కార్మికులను రాజకీయంగా బెదిరించో కార్మికుల తరపున వాదించే లాయర్లను డబ్బులతోనో కొని తమకు న్యాయం దక్కకుండా చేస్తున్నారని అన్నారు. బెల్టు యాజమాన్యం తరపున కార్మికుల శ్రమతో కొన్న భూములు అమ్ముకుని సొమ్ము చేసుకున్న జేఏసీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కర్మాగారానికి సంబంధించిన హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో రెండు కోట్ల కుంభకోణం జరిగిందని, ఎస్బిఐలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్న నిధులను కార్మికులకు అందేలా చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులతో పాటు రాజీనామా చేసిన కార్మికులకు ఇంకా పదవీకాలం ఉన్న కార్మికులకు గ్రాడ్యువిటీ పిఎఫ్ వంటి నిధులను యాజమాన్యం పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం పిన్ క్విస్ట్ ఆధీనంలో ఉన్న కర్మాగార స్థలాన్ని ఐటిసి యాజమాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం ఉందని అన్నారు. బిల్ట్ యాజమాన్యం తమకు సెటిల్మెంట్లను, బకాయిలను చెల్లించిన తర్వాతే కొనుగోలు విషయంలో ఐటీసీ యాజమాన్యం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. లేదంటే బిల్ట్ ప్రధాన గేటు ముందు తమ కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రింట్ కార్మికులు పంజాల సత్యనారాయణ లింగంపల్లి శ్రీనివాస్, ఎండీ హుస్సేన్, రాగటి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీకీ బడ్జెట్ కేటాయించాలి

- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలు ప్రారంభం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగులో గిరిజన యూనివర్సిటీకీ పార్లమెంట్‌లో బడ్జెట్ కేటాయించి పక్కా భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా 3వ మహసభల సందర్భంగా జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని మొత్తం కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తోందన్నారు. ములుగు జిలాకు ఇచ్చిన గిరిజన యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పక్క భవనాలు ఎలా నిర్మాణం జరుగుతాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రి పదవికి అర్హులు లేక ప్రభుత్వం విద్యాశాఖకి మంత్రిని ఏర్పా టు చేయటం లేదన్నారు. అధికారం లో వచ్చి 100 కాదు 200 రోజులు దాటుతున్న ప్రభుత్వం విద్యార్థులకి ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్స్,రీయింబర్స్ ఇవ్వడం లేదన్నారు. 8 నెలల నుంచి పెండింగ్ మెస్ కాస్మో టిక్ చార్జీలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, ఉపాధ్యక్షులు సాదు రాకేష్, మోర లక్ష్మణ్, రవితేజ, బాలేశ్వర్ , భరత్, రంజిత్ , స్వామీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎక్కడెక్కడ గమనించి పరిష్కరించాలని ప్రతిఒక్కరూ పార్టీ ప్రతిష్ఠానికి కృషి చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ మండల అధ్యక్షులతో, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పాక్స్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తుచేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసేలా ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ప్రతీకార్యకర్త జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతంచేయాలని సూచించారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారాపార్టీపై నమ్మకాన్ని పెంచాలన్నారు. ప్రతి నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తే మాత్రమే విజయాలు సాధ్యమవుతాయి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బడికే కష్ణ స్వామి, తుపాకుల రాములు, జనగామ పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ఏడున్నర గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వెలికట్టే యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నా యకులు అబ్దుల్లా కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, నాయకులు కీసర సునీల్‌రెడ్డి , గ్రామఅధ్యక్షుడు వెలికట్ట వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ మురారిశెట్టి అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా నేతలకు కొమ్మూరి సన్మానం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షురాలుగా మున్నీబేగం ఎన్నికైన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సత్కరించారు. మహిళ కాంగ్రెస్ సభ్యత్వాలు చేసి క్రియాశీలకంగా పని చేసిన వారికి పదవులు దక్కుతాయని ఆయన అన్నారు.

ముదిరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని గంగాపురం గ్రామంలో బందారం లక్మి అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబాన్ని ఎడ్ల మదుసూదన్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గంగాపురం గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన నేను ముందుండి ఆదుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు, జిల్లెల దాయకర్ రెడ్డి జిల్లా నాయకులు,ప్రభాకర్ రెడ్డి, గాల్ రెడ్డి, జ్యోతి ఉమపతి, జిలకర సదానందం, ధనుంజయ, శామకుమార్, జలంధర్ రెడ్డి, నజీర్, నర్సమ్మ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి డీసీసీ అధ్యక్షుడికి ఆహ్వానం



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈనెల 23న మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో నిర్వహించనున్న తన కుమారుడు రాహుల్‌రెడ్డి వివాహానికి హాజరుకావాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని మంగళవారం 327-ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభలేఖ అందించారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎల్లయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా మండల కేంద్రానికి చెందిన నియమిస్తూ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. మంగళవారం జరిగిన డీసీసీ కార్యాలయంలో ఆయన ఈ నియామక పత్రాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్ల నాగుల శ్వేతా వెంకటాచారి,మండల యువజన అధ్యక్షులు ఎద్దు హరీష్, కోడూరు సిద్దేశ్వర ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నాగారంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం గ్రామ మాదిగ కులస్తులు మంగళవారం నిర్వహిస్తుండగా కార్యక్రమానికి నాగారం మాజీ సర్పంచ్ బొట్లభాస్కర్ ఆహ్వానం మేరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య రూ.5016 వేలు అందించారు.

విపత్తుల సమయంలో ఉత్తమ సేవలందించాలి

నవతెలంగాణ-డెస్క్

ప్రకతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు అత్యుత్తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని సంస్మృతి విహార్‌లోని శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకతి విపత్తులు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాల నుండి కాపాడటంలో ఆపదమిత్ర వాలంటీర్లు సేవలందించాలన్నారు. ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించవచ్చనే మెలకువలను ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు.

హనుమకొండ జిల్లా ఫైర్ అధికారి కొండం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మేము చెప్పే మెళుకువలు నేర్చుకొని ఆపద కాల సమయంలో వారిని రక్షించు కోవడానికి, పక్కవారిని కూడా రక్షించుకోవడానికి, పనికివస్తాయని అంతేకాకుండా సమాజసేవ చేసిన వారమవుతావని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫైర్ అధికారి కె. వెంకట సతీష్ కుమార్, హసన్ పర్తి తహసిల్దార్ ప్రసాద్, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మంగళవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన అభివద్ధి పనుల పై సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలెక్టర్ కార్యాలయము నుండి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. పాఠశాలలకు మంజూరైన పనులు వాటికి కేటాయించిన నిధులు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సూచనల ప్రకారం గా విద్యాశాఖ అధికారులు ఇంజనీర్ ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని, నిధులు కూడా అదే విధంగా ఖర్చు చేయాలన్నారు. మంజూరైన నిధులకు మించి ఖర్చు చేయరాదని కలెక్టర్ సూచించారు. సైన్స్ ల్యాబ్ గ్రీన్ స్కూల్ వంటి నిర్మాణాలను చేపట్టాలన్నారు.

అదేవిధంగా కోతులు కుక్కలు పాఠశాలల్లో కి ప్రవేశించకుండా సోలార్ ఫెన్సింగ్ చేయించాలని సోలార్ లైట్స్ ఏర్పాటు చేయించాలన్నారు. పూర్తయిన పనులను ఎంబి రికార్డ్ చేసి వెంటనే నివేదిక అందించాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో విద్యాశాఖ అధికారి రమేష్ శ్రీనివాస్ శ్రీధర్ ఇంజనీరింగ్ అధికారులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై ఆసక్తి కలుగుతుంది : కలెక్టర్





నవతెలంగాణ-నర్మెట్ట

అహ్లాదకరమైన వాతావరణం కల్పించుకొని పక్కా ప్రణాళికతో మార్గనిర్దేశనం చేసుకోని విద్యలో పోటీతత్వం ఎంతో అవసరం. జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంలో ఎస్.ఎస్.సి. విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యాశాఖ వివిధ సబ్జెక్టు నిపుణులైన ఉపాధ్యాయులు పాల్గొనగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 7 సబ్జెక్టు లపై విద్యార్థులలో నెలకొన్న అపోహలు, అనుమానాలను నివత్తి చేసేందుకు రాష్ట్ర స్థాయి నుండి ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులైన శిక్షకులను ఈప్రేరణ కార్యక్రమానికి రప్పించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు మార్గనిర్దేశనం కోసం డీఈవో రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పాల్గొని తన ప్రసంగంతో విద్యార్థులను ఉత్తేజ భరితులను చేశారు. మానసిక ధైర్యాన్ని ఇచ్చారు. వారిలో నెలకొన్న అపోహలు తొలగిస్తూ ఆత్మస్థైర్యం పెంపొందించారు. విద్యపై ఇష్టత పెంచుకోవాలని అత్యుత్తమ మార్కులను సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని ఏమాత్రం వృథా చేయరాదన్నారు. ప్రతీ విద్యార్థి ప్రణాళికతో విద్య నభ్యసించాలన్నారు.

జనగామ జిల్లా విద్యలో ఉత్తమస్థాయి ఫలితాలు సాధించేందుకు జిల్లా యంత్రాంగం వేస్తున్న అడుగులు ఫలితాలను ఇస్తున్నాయని దాతల సహకారం లభించడం, విద్యాశాఖ అధికారులు అంకితభావంతో పనిచేయడం విద్యార్థులు పాఠశాలకు 100శాతం హాజరవుతూ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు. సమయానికి భోజనం చేయాలని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై ఆసక్తి కలుగుతుందన్నారు. త మపిల్లల భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకునేందుకు దాతలు ముందుకు రావ డం హర్షణీయమన్నారు.విద్యార్థుల మధ్య ఈ ఒరియంటేషన్ కార్యక్రమాలు ఐక్యత ను పెంపొందిస్తాయన్నారు.విద్యలో చర్చ ద్వారా విజ్ఞానం బలీయంగా నాటుకుం టుందని చెప్పారు. అనంతరం దాతలు సమకూర్చిన పరీక్ష ప్యాడ్, స్కేల్, కంపా క్స్, పెన్ తదితర పరీక్ష సామగ్రి తో కూడిన కిట్ ను విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ మడుపల్లి ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు వేణు, గోపాల్ రెడ్డి, కమల, తహసీల్దార్ ఆంజనేయచారి, సబ్జెక్టు నిపుణులు, రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాకే రోడ్డు పనులు చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో హైదరాబాదు రోడ్డులోని ఎన్‌హెచ్ 163 రోడ్డును ఆనుకొని పసరమడ్లస్టేజి వరకు నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లను కోల్పోతున్న బాధిత ప్లాటు యజమానులకు నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో బైపాస్‌లో ప్లాట్లు కోల్పోతున్న యజమానుల సమావేశం వేమునూరు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా కనకారెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ఉద్యోగులు, పైసాపైసా కూడబెట్టుకుని పిల్లల భవిష్యత్తు కోసం జనగామ పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేశారన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డు వల్ల వందలాది మంది ప్రజల ఇళ్ల స్థలాల జాగను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివద్ధి పేరుతో వాళ్లకు అన్యాయం చేయవద్దని కోరారు. రోడ్డు నిర్మాణం జరిగితే సౌకర్యం వస్తది కావచ్చు కానీ ఆసౌకర్యం పేరుతో అనేకమంది రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వారికి నోటీసులుఇచ్చి ఎవరి స్థలం ఎంత మేరకు పోతుందో వారి జాబితాను విడుదలచేసి ముందుగా వారికి నష్టపరిహారం అందించిన తరువాతనే రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ఇటీవల జనవరి నెలలో సుప్రీంకోర్టు కూడా తీర్పు వెలువరించిన విషయాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవాలన్నారు. హడావుడిగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం కోసం బాధితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్ రేటు ప్రకారం గజానికి రూ.15 వేలు చెల్లించాలని లేకుంటే కోల్పోతున్న జాగాకు సమానమైన స్థలం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన సీపీఐ(ఎం) అండగా నిలబడుతుందని, సమరశీల పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. అంతకుముందు బాధితులు వ్యక్తిగత దరఖాస్తులను స్థానిక ఆర్డిఓ కు అందజేశారు. అనంతరం బైపాస్‌రోడ్డు ప్లాట్లు కోల్పోతున్న బాధితుల పక్షాన పోరాట కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.

ప్లాట్లు కోల్పోతున్న బాధితుల పోరాట కమిటీ ఎన్నిక

గౌరవ సలహాదారులుగా మోకు కనకా రెడ్డి, ఇర్రి అహల్య, జోగు ప్రకాష్, అధ్యక్షులుగా బూడిది గోపి, ఉపాధ్యక్షులుగా ఈల జనార్దన్, ఇమ్మడి దేవేంద ర్‌రెడ్డి, లంగిని, కార్యదర్శిగా వేము నూరి రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శు లు గా వడ్డేపల్లి శ్రీనివాస్, గుండు రాజశేఖర్, గాజుల రాజశేఖర్, కోశాధికారిగా గూ డెల్లి కృష్ణారెడ్డి, న్యాయసలహాదారులుగా బిర్రు స్వప్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అక్రమమట్టి దందాపై రెవెన్యూ, పోలీస్ అధికారుల దాడులు

- రెండు టిప్పర్ లారీలు, జేసీబీ సీజ్

నవతెలంగాణ-జనగామ



అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను, ఒక జెసిబిని రెవెన్యూ, పోలీస్ అధికారులు మంగళవారం సంయుక్తంగా జరిపిన దాడుల్లో పట్టుకుని సీజ్ చేశారు. గుట్టు చప్పుడు కాకుండా గత కొంతకాలంగా మట్టిని తరలిస్తున్నట్లు జిల్లాలోని రఘునాథపల్లి మండలం రెవెన్యూ, పోలీసులకు సమాచారం అందడంతో తహసిల్దార్ మోసిన్ ముస్తాబా, ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ నేతృత్వంలో పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులు కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. శివాజీ నగర్ గ్రామ సమీపంలో వ్యవసాయ క్షేత్రం చదును పేరుతో మట్టిని తీసి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండడంతో రెండు టిప్పర్లను, అదేవిధంగా ఒక జెసిబిని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. టిప్పర్లతో పాటుగా ముగ్గురు డ్రైవర్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. పలు మైనింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ యాదవ్ తెలిపారు.

ఇదిలా ఉంటే సోమవారం అర్ధరాత్రి వెల్దిగ్రామంలో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తహసిల్దార్ మోసిన్ స్వయంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ట్రాక్టర్‌ను కూడా సీజ్‌చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక, మట్టి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా స్థానికులు అధిక ధరలకు లోకల్ మార్కెట్లో ఇసుకను విక్రయించినట్లు తెలిసినా కూడా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక పాలసీపై ఉక్కు పాదం మూతామని ప్రకటించిన కొద్ది సేపట్లోనే అదే రోజు అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేయడం, మరునాడే రెండుమట్టి టిప్పర్‌లను, జేసీబీని సీజ్ చేయడం అధికారుల నిబద్ధతకు అద్దం పడుతుంది. ఈ దాడుల్లో నాయబ్ తహసీల్దార్ చుంచు శంకర్, ఆర్ఐశరత్, పోలీస్ సిబ్బంది యుగేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఐఆర్‌సీఎస్ చైర్మన్ విజయచందర్‌రెడ్డి

- ఐఆర్‌సియస్ చైర్మన్, డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి
- కిట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నక్కలగుట్ట



కిట్స్ వరంగల్ ఔత్సాహిక విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేయడం ద్వారా తమ సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారని ఐఆర్‌సియస్ చైర్మన్, డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి అన్నారు. కిట్స్ వరంగల్ యన్ యస్ యస్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్‌విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నక్కలగుట్ట హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, లయన్స్ క్లబ్ వరంగల్ వారి సహకారం తో కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్‌డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీ కాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కార్య నిర్వాహక అధ్యాపక, విద్యార్థి బందాన్ని రక్తదానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను పెంపొందించడాన్ని అభినందించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి టెక్నాలజీ అభివద్ధిలోనే కాకుండా మానవుని ప్రాణాలను కాపాడే సామాజిక సేవలో కూడా కిట్స్ వరంగల్ ముందుంటుందన్నారు.

కిట్స్ డబ్ల్యు సిబ్బంది, విద్యార్థులు 550 యూనిట్లు రక్తదానం చేయడం ద్వారా తమ సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారు అని లయన్స్ క్లబ్ వరంగల్ సీనియర్ సభ్యులు, కిట్స్‌డబ్ల్యూ కోశాధికారి పి.నారాయణరెడ్డి సగర్వంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ లయన్స్ క్లబ్, వరంగల్ కె. వెంకట రెడ్డి, నక్కలగుట్ట హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్, శ్రీ శివకుమార్, లయన్స్ క్లబ్ సభ్యుడు, పి.శ్రీనివాస్‌రావు, కిట్స్ వరంగల్ యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, సిహెచ్.సతీష్ చంద్ర, అదనపు పిఓ, యస్. భార్గవిలి, డీన్ విద్యార్థి వ్యవహారాలు, ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్ విద్యార్థి వ్యవహారాలు, ఈఈఈ అసోసియేట్ ప్రొఫెసర్, యం.నర్సింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కిట్స్ డిస్పెన్సరీ బందం డాక్టర్ సుష్మిత, డాక్టర్ తిరుపతి,మెడికల్ సూపర్‌వైజర్ వి. నీలకంఠం, యస్ యస్ యస్ క్లబ్ క్లబ్‌కు చెందిన విద్యార్థి ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ క్లబ్ స్టూడెంట్ హెడ్ పి.శివమణి, గుజ్జునూరి మనోహర్, వివిధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, విద్యార్థిప్రతినిధులు, వివిధ క్లబ్‌ల జనరల్ సెక్రటరీలు, అధ్యాపక సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-కొడకండ్ల



త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానిక సర్పంచ్ ఎన్నికల కోసం కార్యకర్తలంతా సమాయత్తం కావాలని పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ భవనంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ప్రజలు అతితక్కువ కాలంలోనే విస్మరించారన్నారు. గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని ఎవరికి భయపడాల్సినంత అవసరం లేదని కార్యకర్తల వెంట బీఆర్ఎస్ పార్టీతో పాటు ఎర్రబెల్లి దయాకర్‌రావు మీ మనిషిలా మీ కుటుంబ సభ్యులకు వెనువెంట ఉంటానని కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. మళ్లీ రాష్ట్ర ప్రజలంతా కెసిఆర్ పాలన కావాలంటున్నారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమ రాములు రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ చెంచు మనెమ్మ రాజిరెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథ ఆలయానికి భారీగా విరాళాలు

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ గుడి అభివద్ధి కోసం దేవులపల్లి నీరజ విజయ్ దంపతులు రూ.25,516లు, దేవులపల్లి గిరిజప్రమోద్ దంపతులు రూ.25,51లు, గుర్రాల పద్మా దయాకర్ రూ. 21,116లు, ఆమెడాపు గీత కములాకర్ దంపతులు రూ.10,016లు, ముక్కెర అనిత రాజేష్ దంపతులు రూ.5,101లు, శివరాత్రి మధుప్రియ మహేష్ దంపతులురూ.5,116లు, కొన్నేరాజు రూ.5,116లు, వెలగల రాణి రూ. 5,116లు, జంగిటి రాజు కొలనపాక రూ.5,116లు, బెల్లంకొండ నిఖిల్ (కొలనపాక) గ్రామస్తులు బెల్లంకొండ చరిష్మా రూ.5,016లు, దారావత్ సంధ్య రాజునాయక్ రూ.5,016లు, ఎదునూరి రాజు రూ.5,016లు, చైర్మన్ గంగం నరసింహారెడ్డికి అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జంగిటి ఆంజనేయులు, ప్రజ్ఞాపురం నర్సింలు, ప్రజ్ఞాపురం శ్రీధర్, కొండం బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

ఏపీఎం వీర్ల వేణు, శిక్షకులు గోలి కొమురయ్య, రమేష్, స్వామి

నవతెలంగాణ-వర్ధన్నపేట



బాలింతలు గర్భిణీలతో పాటు మహిళలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని సెర్ప్-డిఆర్డిఏ ఏపిఎం వీర్ల వేణు, శిక్షకులు గోలి కొమురయ్య, రమేష్, స్వాములు అన్నారు. డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కౌసల్యాదేవి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలో బందావన మహిళా సమైక్య కార్యాలయంలో సోమ, మంగళ రెండు రోజులపాటు మానవ అభివద్ధి సూచికాలపై వివో ప్రతినిధులకు, వివోఏలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పని దినాలు పెరుగుతాయని తద్వారా ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి, ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ప్రతిరోజు తినే ఆహారంలో పండ్లు పాలు కాయకూరలు,పప్పుదినుసులు తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనదని తెలిపారు.

ముందుగా ఇల్లంద తుంగభద్ర వివో, ఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన సందర్భంగా వర్ధన్నపేట సభ్య సమైక్యల ప్రతినిధులందరూ, క్షేత్రస్థాయి సిబ్బంది పూల బొకేలు శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీఈపి ఏపీఎం అశోక్, సీసీలు గోలి కొమురయ్య , స్వామి, రమేష్, ప్రతినిధులు సునీత, రజిత, వివిధ గ్రామాల అధ్యక్షులు స్వప్న , పుష్ప, సరిత, నజీమా, మౌనిక, ఎల్లమ్మ, సంధి పద్మ, భవాని,వివోఏలు కవిత , జ్యోతి, దయాకర్, పద్మ, రమ, కొండేటి సుమన్, రాయపర్తి, వర్ధన్నపేట , పర్వతగిరి ఎస్వీఈపి సిఆర్పిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్-2025 లో 'షైన్' ప్రభంజనం

నవతెలంగాణ-నయీంనగర్

జేఈఈ మెయిన్స్-2025 ఫలితాలలో 98.59 శాతం సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పి. రాజేంద్రకుమార్,మూగుల రమేష్లు తెలియజేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ - 2025 ఫలితాలలో షైన్‌జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్, అడ్వాన్స్ , నీట్లలో అత్యుత్తమ మైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ , ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు.

ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సంటైల్ సాధించిన జి.వికాస్ 98.59, పి.మహేష్-97.23, సిహెచ్.శ్రీతన్-96.04లను అభినందించారు . వీరితో పాటుగా 29 మంది విద్యార్థులు 90.0శాతం పైగా ఫలితాలు సాధించారని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ , ప్రేరణతో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన షైన్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కో-ఆర్డినేటర్ రమేష్‌యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజుగౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



G. Vikas (App. No. 250310188959) 98.59 | P. Sri Mahesh (App. No. 250310050616) 97.23 | Ch. Srithan (App. No. 250310037881) 96.04



అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ

నవతెలంగాణ-చిన్నగూడూరు

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని ఆకేరు వాగును పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసేవారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈతనిఖీల్లో చిన్న గూడూరు సబ్ఇన్స్‌పెక్టర్ ఝాన్సీ, సీఐ, ఎస్సైలు ఉన్నారు.

ముగ్గురు పిల్లల తల్లిదండ్రులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు అవకాశం కల్పించాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని కొడకండ్ల మండలంలో గత కొన్ని రోజులుగా 1995సంవత్సరం తర్వాత ఇద్దరుకు మించి పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అవకాశం కల్పించాలని గాంధీనాయక్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు తొర్రూర్ మండల గిరిజన, వివిధ సంఘాల నాయకులు హపావత్ సురేష్, జాటోతు సురేష్, దాట్ల యాకయ్య, రాము పలువురు సంఘీభావం తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు పిల్లల నిబంధనతో గ్రామాల అభివృద్ధిలో ఎంతో అనుభవం ఉన్న ప్రజా సేవకులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ అవకాశం కల్పించే విధంగా నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు.

నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలి



- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనల ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనల మేరకు అధికారులు పనిచేసి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్, అధికారులకు, ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనలు అమలు చేస్తూ పనిచేయాలని, సంబంధిత సిబ్బందికి సూచించారు. జిల్లాలో 18 జడ్పీటీసీ స్థానాలకు 18 రిటర్నింగ్ అధికారులు, 193 ఎంపీటీసీ స్థానాలకు 63 మంది రిటర్నింగ్ అధికారులు, 63 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి మాస్టర్స్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్‌లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించడం జరిగిందని, ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా గాని ఫోన్‌లో గాని క్లారిఫికేషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని, ప్రతి దానికి సమాధానం ఎన్నికల సంఘం జారీ చేసిన ఆర్‌వో బుక్‌లో ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కే.వీరబ్రహ్మచారి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి రూ.54 కోట్ల భారం...!

- మద్యం రేట్ల పెంపుతో మానుకోట మద్యం బాబుల జేబుకు చిల్లు
- బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వైనం.. ?

నవతెలంగాణ-మహబూబాబాద్

జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫార్సుల మేరకు తెలంగాణ ప్రభుత్వం బీర్లపై 15 శాతం పెంచుతున్నట్లు ప్రకటించి మంగళవారం నుంచి అమల్లోకి తెస్తామని ప్రకటించింది. అయితే బీరు ధరను ఎమ్మార్పీ రేట్లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో జిల్లాలో మద్యం షాపుల యజమానులు బీర్లు అమ్మకాలను నిలిపివేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్టు సమాచారం. ధరలు ప్రకటించిన తర్వాత ఎక్కువ రేట్లకు అమ్ముకోవచ్చనే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది.

మానుకోట జిల్లావ్యాప్తంగా 59 వైన్స్‌లు, 9 బార్లలో బీర్ల విక్రయాలను నిలిపివేశారు ప్రస్తుతం రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్ ఐ వాట్స్, లైట్ బీర్లు ఒకటి రూ.150, స్ట్రాంగ్ బీర్లు ఒకటి రూ.160కి విక్రయిస్తున్నారు. అలాగే బడ్వైజర్, అల్ట్రా బీర్లను లైట్ బీర్లను ఒకటి 210 రూపాయలకు, స్ట్రాంగ్ బీర్లను 220 రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం పెంచిన 15 శాతం లెక్కలో



తీసుకుంటే బీరు ధర రూ.170 దాకా పలకొచ్చు ఈ లెక్కన మానుకోట మద్యం ప్రియులపై రోజుకు రూ.15 లక్షలు అదనపు ఆర్థిక భారం పడనుంది. నెలకు రూ.4కోట్ల50 లక్షలు సంవత్సరానికి రూ.54 కోట్ల భారం పడనుంది. ఈ నేపథ్యంలో బ్లాక్ మార్కెట్‌లో ఒక్కొక్క బీరు రూ.200 నుంచి రూ.300కు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ నిబంధన మేరకు మద్యం షాపు యజమానులు ఆర్ వన్, ఆర్ టు రిజిష్టర్లలతో పాటు స్టాక్ రిజిష్టరర్, సేల్స్ రిజిష్టర్‌లు నిర్వహిస్తారు. ఇందులో ఏరోజుకారోజు చేసిన విక్రయాలను స్టాక్ రిజిష్టర్‌లో చేసుకుంటారు. ఎక్సైజ్ నిబంధన ప్రకారం ఏ రోజు కా రోజు వచ్చిన సరుకును ఆర్ వన్ రిజిష్టర్ లో నమోదు చేస్తారు. అలాగే ఆరోజు వచ్చిన సరుకుతో పాటు షాప్ లో నిల్వవున్న సరుకును రెండిటిని కలిపి ఆర్-2 రిజిష్టర్‌లో నమోదు చేస్తారు. ఈరెండు రిజిష్టర్లు ఎక్సైజ్ అధికారులకు చూపించాలి. సేల్స్ రిజిష్టర్ స్టాక్ రిజిష్టర్ వేర్వేరుగా నిర్వహిస్తారు. ప్రస్తుతం బీర్ల రేట్లు పెంచుతామనడంతో బ్లాక్ మార్కెట్‌లో నిలువ చేసుకున్నట్లు తెలిసింది. భారీగా బెల్ట్ షాపులలో డంపింగ్ చేసినట్లుగా తెలుస్తుంది.

- అదనపు ధర వసూల్‌పై అనుమానాలు.. ?

వాస్తవంగా ప్రభుత్వం మద్యం రేటును పెంచినప్పుడు మద్యం షాపులలో ఉన్న సరుకు ఆధారంగా నిబంధన ప్రకారం లెక్కగట్టి పెంచినరేట్లను అక్కడ ఉన్న సరుకుపై వసూలు చేసి చలానా రూపంలో ప్రభుత్వ ఖజానాకు జమ చేయవలసి ఉంటుంది. పాత ధరపై దిగుమతి చేసిన బీర్లపై కొత్త ధర ఎంఆర్‌పీ స్టిక్కర్ అంటించి విక్రయాలు జరపవలసి ఉంటుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. మద్యం షాపుల్లో ఉన్న బీర్లపై 15శాతం అదనంగా వసూలు చేస్తారా లేదా అనేది ప్రశ్నార్థకం. పెంచిన ధరల ఆధారంగా ఒక్కో వైన్స్ రూ.5 లక్షల నుంచి రూ.6లక్షలు దండుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.

అత్యున్నతమైన ఫలితాలు సాధించాలి ..



- స్టేట్ రిసోర్స్ పర్సన్ భయగాని రామ్మోహన్

నవతెలంగాణ -మరిపెడ

పదవ తరగతి పరీక్షలలో అత్యున్నతమైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ భయగాని రామ్మోహన్‌రావు అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు స్టేట్ రిసోర్స్ పర్సన్ బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆంగ్ల స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐఎఫ్‌పీ, ఎల్ఎంఎస్ పదవ తరగతి పరీక్షల అవగాహన కార్యక్రమాలను అనుసరించి వారి వారి పాఠశాలలో ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ఉపయోగిస్తూ అధునాతనమైన బోధన చేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ అంథోని డిసౌజ, ఎల్ఎఫ్‌పీ ఉపయోగాన్ని వివరి ంచారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ శంకర్ ఎల్ఎంఎస్ వివరించారు. బయగాని రామ్మోహన్ పదవ తరగతి ఆంగ్లంలో అత్యధిక మార్కులు పొందడం కోసం ఓరియంటేషన్ ఇచ్చారు. ఈసమావేశంలో మరిపెడ ఎల్లా మండల కన్వీనర్ మంగు, నరసింహులపేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాల ఆంగ్ల ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నాయకులు ముందుండాలి



- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్థానిక సమస్యల పరిష్కారంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ నాయకులు ముందు ఉండాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కోరారు. సీపీఐ(ఎం) పార్టీ మహబూబాద్ పట్టణ వార్డు బాధ్యుల సమావేశం సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ మానుకోట పట్టణ ప్రజలు అనేక సమస్యలతో సతమవుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పోరాటాలను నిర్వహించాలని కోరారు, మానుకోట పట్టణ ప్రజలు ఉండటానికి ఇల్లు లేక, రేషన్ కార్డులు లేక, గ్యాస్ సబ్సిడీ పడక అనేక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక మున్సిపల్ అధికారులు సమస్యల పరిష్కారం కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు. పట్టణంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయుటలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారన్నారు, రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించినారు, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, భవిష్యత్ కార్యాచరణ లేకపోవడమే నిదర్శనమన్నారు. పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. పేదవారికి రేషన్ కార్డులు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకయ్య, హేమానాయక్, బానోతు వెంకన్నతోపాటు వార్డ్ బాధ్యులు గౌను వెంకన్న, యమగొని, వెంకన్న, తోట శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, రేఖ దేవేందర్, మందుల మహేందర్, ఎస్‌కే.రజాక్, బేతమళ్ల విజయలక్ష్మి, పంజాల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలలో ఎంఎల్‌హెచ్‌పీలు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్ ఆదేశించారు. స్థానిక ఐఎంఏ హాల్ నందు జిల్లాలోని ఎంఎల్‌హెచ్‌పీలు, ఇతర లైన్ శాఖల తో నిర్వహించిన సమన్వయ రివ్యూ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఎంఎల్‌హెచ్‌పీలు తప్పనిసరిగా చేయాలని, ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే అటువంటి వారిని సంపూర్ణ సురక్ష కేంద్రాలకు పంపించి నిర్ధారణ చేసి మందులు ఇప్పించాలని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సీఎస్‌ఓ సారయ్య, ఎస్‌యూవో రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్‌లు పురుషోత్తం, గీత, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్‌లు, ఎంఎల్‌హెచ్‌పీలు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ శాంత రాజ్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గోర్ బంజారాలది.. విభిన్నమైన సంస్కృతి..

- 15న సేవాలాల్ మహారాజ్ జయంతి
- ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి
- మానుకోటలో సేవాలాల్ మందిరం నిర్మించాలి
- 'నవతెలంగాణ'తో డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



'దేశవ్యాప్తంగా గోర్ బంజారాలది విభిన్నమైన సంస్కృతి, ప్రత్యేక భాష సాంప్రదాయాలు కలిగి ఉన్నాయి. సంత్ సేవాలాల్ మహారాజ్, మేరా మా యాడిని దైవంగా భావిస్తామని ప్రముఖ వైద్యులు డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్ తెలిపారు. ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'ముఖాముఖితో ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గోర్ బంజారాలు ఉన్నారు. వారు గోర్ బోలి(గోర్ భాష) అనే ప్రత్యేక భాషలో మాట్లాడుతారు. ఎలాంటి వసతుల్లేని తండాల్లో నివసిస్తూ ప్రత్యేక వస్త్రధారణ ఆహారపు అలవాట్లతో జీవనం సాగిస్తున్నారు. వారు కోర్ సమాజం(గోర్ బంజారాలు కాని వారు) కంటే వారు విభిన్న సంస్కృతి కలిగి ఉంటారు. వారి కుటుంబాల్లో నిర్వహించే అన్ని శుభకార్యాల్లో వారి తల్లిదండ్రుల పేరిట మొదటి పూజ నిర్వహిస్తుంటారు. తరతరాలుగా సాత్ భవానీలను తల్లి సమానులుగా, సేవాలాల్ మహారాజ్‌ను తండ్రితో సమానంగా భావించి పూజలు చేస్తారు. నాడు గ్రామాలకు దూరంగా నివసించే గోర్ బంజారాలు నేడు అన్ని వర్గాల వారితో కలిసి ఆధునిక సమాజం వైపు అడుగులు వేస్తున్నారు. వారిని అభివృద్ధి దిశగా పయనించేలా చేసిన సంత్ సేవాలాల్ జీవిత చరిత్ర పూర్తి స్థాయిలో తెలుసు కోవాల్సిన ఆవశ్యకత ఉంది. అందుకే సేవాలాల్ జయంతి, వర్ధంతి వేడుకలను గోర్ బంజారాలు నిర్వహించాలి. ప్రభత్వం కూడా సేవాలాల్ మందిరాలు అత్యధికంగా నిర్మించాలి. రాష్ట్రంలో కూడా అన్ని జిల్లాల కంటే గోర్ బంజారా జనాభా , ప్రజా ప్రతినిధులు మహబూబాబాద్ జిల్లాలో ఎక్కువగా ఉన్నారని, సేవాలాల్ మందిరం నిర్మించాలన్నారు. కనీసం విగ్రహం కూడా లేదు. ప్రభుత్వాలు స్పందించి మహబూబాబాద్ జిల్లాలో సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామ యాడి మందిరాలు ప్రభుత్వ స్థలంలో నిర్మించాలి. ఇందుకు గిరిజన మంత్రి, మహబూబాబాద్, ఆదిలాబాద్ గిరిజన పార్లమెంట్ సభ్యులు, రాష్ట్రంలోని 12మంది గిరిజన ఎమ్మెల్యేలు, మహబూబాబాద్ ఎంపీ, జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు చొరవ చూపాల్సి ఉంది. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు వివిధ రోజుల్లో కాకుండా, ఫిబ్రవరి 15న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి. గోర్ బాంజారా విద్యార్థులు, ఉద్యోగులు భాగస్వాములను చేసేందుకు ఆయన జయంతిని సెలవు దినంగా ప్రకటించి వారి అభివృద్ధికి కృషి చేయాలని నెహ్రూ రాథోడ్ కోరారు.



బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

- మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. పోచారం, బొమ్మకల్ గ్రామాల్లోని ముఖ్య నాయకులతో ఆయన సోమవారం మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఏఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్, కూకట్ల వీరన్న, అంగోతు సీత్యానాయక్, మాజీ సర్పంచ్‌లు నునావత్ లక్ష్మి బాలు నాయక్, మాజీ అధ్యక్షుడు రాచకొండ వెంకన్న, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎరసాని రామ్మూర్తి, మండల యూత్ ఉపాధ్యక్షుడు కూకట్ల యాకన్న, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు గిరగాని రవి, మద్దెల నరేష్, మాజీ వార్డు సభ్యులు పొడిశెట్టి సమ్మయ్య, యూత్ నాయకులు అంగోతు శంకర్, దేవేందర్, జయరాం, దంతాలపల్లి వెంకన్న, బానోతు సంఘ్య, పొడిశెట్టి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో ప్రస్తుతం ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇసుక కేసులు నమోదైన వారు, మళ్లీ ఇసుక అక్రమ రవాణాలో పాల్గొంటే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

మతోన్మాదుల దాడిని ఖండించండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రాంమూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

చిలుకూరి బాలాజీ దేవస్థానప్రధాన అర్చకుడు రంగరాజన్ ఓ దళితుడిని పూజారిని చేసి తన భుజాలపై ఎత్తుకొని కుల వివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకు ఆయనపై మతోన్మాదులు మూకదాడికి పాల్పడ్డారని కేవీపీఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ విమర్శించింది. జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ కుల వ్యవస్థను రక్షించడానికి రామ రాజ్య స్థాపన అనే మతోన్మాద సంస్థను స్థాపించిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది చిలుకూరు బాలాజీ దేవస్థాన ప్రధానార్చకుడు రంగరాజన్, ఇంటి పై దౌర్జన్యం చేయడమే కాకుండా పరుష పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడి చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రామరాజ్య స్థాపన అనే సంస్థ ముసుగులో శుక్రవారం రంగరాజన్ ఇంటిపై మూక దాడికి పాల్పడ్డాడని ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు...

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- సీఐ జీడీ సూర్య ప్రకాష్

నవతెలంగాణ-గూడూరు

ఇకనుండి మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ జీడి సూర్యప్రకాష్ హెచ్చరించారు. మండలంలోని పాకాల వాగును మంగళవారం పరిశీలించారు. గూడూరు సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్ట ప్రకారం , పీడీపీపీ, మైనింగ్ ఆక్ట్ లాంటి కఠినమైనసెక్షన్స్‌ల కింద కేసులు పెట్టడం, వాహనాలను కోర్టుకు జప్తు చేస్తామని హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పాల్గొన్నార.



విద్యుత్ అభివృద్ధి పనుల పరిశీలన


నవతెలంగాణ-తొర్రూరు



వేసవి ముందస్తు ప్రణాళికలో భాగంగా తొర్రూరు మండలంలో జరుగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ మంగళవారం పరిశీలించారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.95 లక్షల వ్యయంతో 5 విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు, 6 అదనపు విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు తొర్రూరు మండలంలోని ఇతర గ్రామాల్లో సుమారు రూ.15 లక్షల వ్యయంతో అమ్మాపురం గ్రామంలో మూడు, గుర్తూరు గ్రామంలో రెండు, సోమారం గ్రామంలో రెండు అదనపు విద్యుత్ నియంత్రికలు ఎర్పాటు చేయనున్నారు. అలాగే వ్యవసాయ 11 కేవీలైన్లలో లోఓల్టేజ్ సమస్య తలెత్తకుండా మూడు లైన్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేశారు. అంతే కాక ఈ వేసవి ముందస్తు ప్రణాళిక అమలులో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలో నాలుగు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ల ఏర్పాటు అలాగే ఏదైనా కారణంతో 33 కేవీ లైనులో సమస్య తలెత్తి విద్యుత్ అంతరాయం కలిగి నప్పుడు ఆ సమయాన్ని తగ్గించడానికి వేరొక సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ లైన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



తొర్రూర్ మండలంలో 15 ఎంపీటీసీలకు సంబంధించిన 81 పోలింగ్ స్టేషన్ల జాబితా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ జాబితాను ఎంపీడీవో పూర్ణచందర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ బోర్డుపై పెట్టారు. గతంలో తొర్రూర్ మండలంలో 79 పోలింగ్ స్టేషన్స్ ఉండేది. ఇప్పుడు అదనంగా రెండు గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడినందున ఇప్పుడు 81 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు.. ఈ81 పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 11వ తేదీ నుండి 13 తేదీ వరకు తీసుకొనబడునని, కావున ఈడ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అభ్యంతరాలు ఏమైనా ఉంటే నిర్ణీత గడువులోగా మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈపోలింగ్ స్టేషన్ల జాబితా తొర్రూర్ మండల అన్ని పార్టీల అధ్యక్షులకు సమావేశం ఏర్పాటు చేస్తామని, హాజరుకావాలని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాపై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్‌ల కింద పీడీపీపీ యాక్ట్, మైన్స్ ఆక్ట్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సాంకేతిక భోధన విద్యార్థులకు ఉపయోగం

నవతెలంగాణ-గార్ల:



సాంకేతిక సహాయంతో చేసే బోధనతో విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా రిసోర్స్ పర్సన్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 8,9,10 వ తరగతుల విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్ లు ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డు ల ద్వారా విద్యా బోధన చాలా సులువుగా అర్థం అవుతుందని తెలిపారు. ఈపద్ధతి ద్వారా నాణ్యమైన భోధన ప్రక్రియ జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల ఆర్పీలు సరస్వతీ, నరేందర్, దస్తగిరి, రాములు, అబ్దుల్, అజీజ్, రజిని,స్నేహలత తదితరులు ఉన్నారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

నవతెలంగాణ-గార్ల:

నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మంగమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రచురణ అభ్యంతరాలు తెలుపుటకు సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 13వ తేదీన అయా గ్రామ పంచాయతీలలో తెలపాలని సూచించారు.

బాధితుడికి చీమల రాజు బృందం చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ పల్లెకు చెందిన తోట రవికీ తీవ్ర గాయాలయ్యాయి, చికిత్సలో భాగంగా అతని రెండు కాళ్లు తొలగించారు. బాధితుడు నిరుపేద కావడంతో చీమల రాజు ముందుకు వచ్చి తన మిత్రుల బృందంతో కలసి కాటారంతోపాటు, పరిసర ప్రాంత గ్రామాలోని వ్యాపారస్తులు, ప్రజలు, యువకుల ద్వారా విరాళాలు సేకరించారు. మొత్తం రూ.1,55 లక్షలను బాధితుడు తల్లి రాధమ్మ కుమారుడు జయకృష్ణకు మంగళవారం అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రంజిత్, మాచర్ల రాజేందర్, తోట రాజేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, దబ్బేట మహేష్, చీమల శ్రీను, కరుణాకర్ రావు, బచ్చు ప్రకాష్, చీమల రాజయ్య, అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ క్యాలెండర్‌ను సీఈ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్స్ యూనియన్ - 64 (ఏఐటీయూసీ) క్యాలెండర్‌ను కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, విధి నిర్వహణ లో సేఫ్టీ సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లం ఓదెలు, రీజినల్ ప్రెసిడెంట్ కోల శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగినేని ధర్మారావు,ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, పెద్దపల్లి రవి, ఎంబటి రవి, మేకల రాజకుమార్, పొట్ల గోపి, అల్లం వేణు, చిట్టెపు అశోక్ రెడ్డి, సోల్లేటి సందీప్, కొప్పుల రవి, ఎం డి సమీర్, బండారి నాగేష్, గజ్జె రాజకుమార్, బైకాని రమేష్, కోలుగూరి చిరంజీవి, పిప్పాల శ్రీపాల్, ఓరుగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతరకు

రూట్ మ్యాప్





నవతెలంగాణ-ములుగు

నేటి నుండి ములుగు జిల్లాలో జరగబోతున్న మేడారం మినీ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వేరు వేరు మార్గాలలో వచ్చే వారు మేడారం వచ్చి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణానికి సంబంధించి రోడ్డు మార్గాలను, ప్రజలకు అర్థమయ్యేలా రూట్‌లను పొందుపర్చినట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ వివరించారు.

రూట్ -1 : హైదరాబాద్ నుంచి

హైదరాబాద్ వరంగల్ నుండి వచ్చే భక్తులు పస్ర, వెంగలాపూర్, నార్లాపూర్, కొత్తూరు మీదుగా, జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటిడిఏ టి వెనుక వైపు, ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హెటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి ఎడమవైపు వెళ్లాలి.

రూట్ -2 : భూపాలపల్లి, కరీంనగర్ నుంచి

భూపాలపల్లి, కరీంనగర్ మీదుగా వచ్చే భక్తులు నార్లాపూర్, కొత్తూరు జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటీడీఏ వెనుక వైపు , ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హెటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి కూడి వైపు వెళ్లాలి..

రూట్ -3 : భద్రాద్రి, ఛత్తీస్‌ఘడ్, ఏటూర్‌నాగారం నుంచి

భద్రాద్రి కొత్తగూడెం, చత్తీస్‌ఘడ్, ఏటూరునాగారం నుండి వచ్చే భక్తులు తాడ్వాయి ఆర్చి మీదుగా మేడారం శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి వివిపి పార్కింగ్ చేసుకొనగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్లాలి.

రూట్ -4 : హైదరాబాద్, వరంగల్ నుంచి

హైదరాబాద్, వరంగల్ నుండి ఆర్టీసీ లో వచ్చే భక్తులు పస్రా, తాడ్వాయి మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోగలరు. భూపాలపల్లి, కరీంనగర్ నుండి ఆర్టీసీ బస్లో వచ్చే భక్తులు నార్లపూర్, చింతల్, ఎలుబాక మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్లాలి.

వీవీఐపీ పార్కింగ్...

వీవీఐపీ పార్కింగ్‌కి నేరుగా వెళ్ళాలి అనుకునే భక్తులు పస్రా, తాడ్వాయి మీదుగా శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి వివిఐపి పార్కింగ్ చేసుకొనగలరు. తిరిగి అదే రూట్‌లో వెనుకకు వెళాలి. మేడారం వచ్చే భక్తులు ఎవరు కూడా మద్యం తాగి వాహనం నడపొద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అలాగే జంపన్న వాగు వద్ద పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నందున జంపన్న వాగు ఆర్చ్ దాటిన తర్వాత కొత్తూరు వైపు వెళ్లే కట్టపై, రెడ్డిగూడెం వైపు వెళ్లే కట్టపై క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. జంపన్న వాగు బ్రిడ్జిపై పార్కింగ్ చేసి వారికి అసౌకర్యం కలిగించొద్దని, ప్రజల సౌకర్యార్థం ఎక్కడికక్కడ ఫ్లెక్సీల ద్వారా రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఏదైనా సమస్య తలెత్తితే మేడారం బందోబస్తులో ఉన్న పోలీసుల సహాయం పొందాలని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం ద్వారకపేట గ్రామంలో మంగళవారం ఆర్ ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40మందికి ఆపరేషన్ అవసరమున్నట్టు గుర్తించారు. వారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పిటల్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తానని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ గుంటోజు వెంకన్న తెలిపారు. డాక్టర్ కత్తి సంపత్, లైన్స్ క్లబ్ వారికి గ్రామ ప్రజలు కృజ్ఞతలు తెలిపారు.

శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలి

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలని మహాదేవ్‌పూ ర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి అన్నారు. నాలుగు మండలాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ టీచర్ల ఒక రోజు వర్క్ షాప్ మహాదేవ్‌పూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొనా మాట్లాడారు. ప్రతీ పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగించి బోధన చేయాలని అన్నారు. కీ రిసోర్స్ పర్సన్ కే శ్రీనివాస్ మాట్లాడారు. ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగించే విధానం పట్ల అవగాహన కల్పించారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ కామిడి సతీశ్‌రెడ్డి, దేవ్‌సింగ్, కుసుమ వెంకటేశ్వర్లు, వసుధ ప్రియ, కొమ్మ జ్యోతి, రవీందర్, సీనియర్ టీచర్లు కిషన్ నాయక్, దారం వెంకటేశ్వర్లు, రాచకొండ భాస్కర్, దయానంద్ స్వామి,శ్యామ్ కుమార్, సరిత, మేరీ భాయి, బయాలజీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా 'పుట్ట శైలజ' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం మంథని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మంథని నియోజ కవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు,నాయకులు కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, టౌన్ అధ్యక్షులు కురతోట రాకేష్, యూత్ మండలాధ్యక్షుడు అలీమ్ ఖాన్, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ మహేష్, మాజీ వార్డు సభ్యులు శంకర్, సిరంగి రవీందర్, మాజీ కాలేశ్వరం దేవస్థాన చైర్మన్ పోత వెంకటస్వామి, సాజిత్, రాజశేఖర్, కారంగుల బాబురావు, వంశీ, మధు , ఇస్తాక్, నరసింహస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

ఏఎమ్మార్ సిఎండిని కలిసిన టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజునాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసీపీ బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ సీఎండి మహేశ్వర్ రెడ్డిని మంగళవారం టిప్పర్ ఓనర్స్ అండ్ వెల్ఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహేశ్వర్ రెడ్డి మండలంలోని నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నేపథ్యంలో రాజు నాయక్ కలిసి టిప్పర్,లారీల సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

ఎన్‌హెచ్ ఆర్సీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్సీ) రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య ఆదేశాల మేరకు ఎన్‌హెచ్ ఆర్సీ రాష్ట్ర క్యాలెండర్ మంగళవారం కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్టు మండల అధ్యక్షులు వేల్పుల మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రజిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు

నవతెలంగాణ-కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన లేతకారి రాజయ్య గాంధీ హాస్పిటల్ లో అనారోగ్యంతో మృతిచెందాడు. గాంధీ హాస్పిటల్ నుండి కాళేశ్వరం వరకు అంబులెన్సు ఏర్పాటు చేయాలని పార్టీ మండల అధ్యక్షులు (ఎస్సి సెల్) లేతకారి రాజాబాబు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మృతదేహాన్ని తీసుకెళ్ళడానికి అంబులెన్సు ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్నాడని, ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బయ్యక్కపేట్‌లో సమ్మక్క జాతర

పుట్టింట వైభవంగా వేడుకలు, తరలిరానున్న ప్రజలు

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామంలో నేడు బుధవారం వనదేవత అయిన సమ్మక్క జాతర ఘనంగా జరగనుంది. సమ్మక్క వనదేవతను ఆడబిడ్డలుగా కొలిచే చంద వంశీయులు(తలపతులు) ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలో గ్రామ దేవతలను ప్రత్యేక పూజలు చేసి గ్రామానికి నాలుగు వైపులా ద్వారా స్తంభాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. అంతరం సమ్మక్క గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పిస్తారు. రాత్రంతా జాగారాలు చేస్తారు. గురువారం రోజు ముస్తాబు చేసిన గజ్జలను దేవర గుట్ట నుండి సమ్మక్క వనదేవతను తలపతులు, చందా వంశీయులు, వడ్డెలు సిద్దబోయిన, ఆల్లెం వంశీయులు కుంకుమ భరణి రూపంలో వనదేవతను గద్దెకు చేరుస్తారు. ఈ వేడుకకు వేల సంఖ్యలో భక్తులు వచ్చి, తల్లికి మొక్కులు సమర్పించుకుంటారు. శనివారం తిరిగి వనప్రవేశం చేస్తారు. ఈ కార్యక్రమంలో చందవంశీయులు (తలపతులు) చంద గోపాల్ రావు, చందా రఘుపతిరావు, చంద కళ్యాణ్‌రావు, చంద పరమయ, వెంకటేశ్వర్లు, గణేష్, వడ్డెలు సిద్దబోయిన చలమయ్య కృష్ణారావు, ఆలం సమ్మయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొటారు.

ఎస్‌ఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ కోరారు.మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ గా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో చదువుకునే పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌కు సొంత భవనాలు తక్షణమే నిర్మించాలని కోరారు. సంవత్సరం క్రితం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రలు వారం రోజులపాటు నిర్వహిస్తామని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ 4వ మహాసభలకు సంబంధించి గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు చేసిన కార్యక్రమాలు కృషి అనేకమైన అంశాల పై చర్చిస్తామన్నారు. పెండింగ్ డైట్ బిల్లులు మెస్ కాస్మోటిక్ చార్జీలు, బిల్లుల బకాయిలను విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా రంగంపై ఎలాంటి సమీక్ష చేయకుండా సరి పడా నిధులు ఇవ్వకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. వెంటనే పోస్టుమెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయకుంటే ఆందోళలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజ్ కమిటీ సభ్యులు సూర్య, మహేష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి సమిష్టిగా ముందుకెళ్లాలి

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్

నవతెలంగాణ - మల్హర్‌రావు/కాటారం



తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం బలోపేతానికి గ్రామీణ వైద్యులు సమిష్టిగా ముందుకెళ్లాలని భూపాలపల్లి ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం కాటారం హడక్ కమిటీ ఆధ్వర్యంలో మండలస్థాయి గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. పల్లెల్లో గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెళ్ళవద్దని, పరిమితికి మించిన వైద్యం చేయరాదని సూచించారు. అందరూ ఐక్యంగా ఉంటూ యూనియన్ నియమ, నిబంధనలు పాటించాలన్నారు. జిల్లా కేంద్రం, కాటారం సబ్ డివిజన్ తోపాటు అన్ని మండల కేంద్రాలలో యూనియన్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం, నిలిసిపోయిన పారా మెడికల్ శిక్షణ తరగతులు పునర్ ప్రారంభానికి ఇప్పటికే స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

కాటారం మండల ఆర్ఎంపీ, పీఎంపీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పంథకాని చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా జాడి రాజశేఖర్, కోశాధికారిగా రాతుపల్లి వినోద్, ఉపాధ్యక్షుడుగా చందు, సంయుక్త కార్యదర్శిగా జగదీష్, అధికారప్రతినిదిగా శ్యాం, గౌరవ అధ్యక్షుడు మల్లెస్ యాదవ్, ఈసీ మెంబర్లు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, వర్కింగ్ ప్రెసి డెంట్ మిడుదొడ్ల రాజు, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్,ఈసి మెంబర్ రమేష్, మాజీ మండల అధ్యక్షులు రపి, కుమారస్వామి తోపాటు ఆయా గ్రామాల వైద్యులు పాల్గొన్నారు.



నేటి నుంచి నాగులమ్మ జాతర

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని కొండాయి గ్రామంలో నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్న జాతరకు ఏర్పాట్లను అధికారులు, పూజారులు సర్వం సిద్ధం చేశారు. కొండాయి గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజులు, నాగులమ్మ, దొడ్లలోని సారలమ్మ గుడులను ముస్తాబు చేశారు. మంగళవారం నాగులమ్మ గుడిని అడివిలోని పుట్టమన్నును ఆదివాసీ మహిళలు సంస్కృతి సాంప్రదాయాల నడుమ తీసుకువచ్చి అలంకరించి ముగ్గులు వేశారు. నేటి జాతర అత్యంత వైభవంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పూజారులు దబ్బగట్ల జనార్ధన్, రాజారం, గోవర్ధన్ తెలిపారు. అలాగే సారలమ్మ వద్ద గుడిని అలంకరించి నేడు గోవిందరాజుల గుడికి తీసుకపోవడం జరుగుతుందని సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం దొడ్ల నుంచి సారలమ్మను గోవిందరాజుల గుడికి వచ్చిన తర్వాత నాగులమ్మ, గోవిందరాజుల పడిగకు పూజలు చేస్తారు. అనంతరం గ్రామ సమీపంలోని గద్దెల వద్దకు సారలమ్మను ప్రతిష్ఠిస్తారు. అనంతరం గురువారం గోవిందరాజులను, నాగులమ్మను దేవర గుట్ట నుంచి వడ్డెరకుండల్లో తీసుకువచ్చి గద్దెల వద్ద ప్రతిష్టిస్తారు. దీంతో జాతర మొదలవుతుంది. శుక్రవారం భక్తుల దర్శనాల అనంతరం శనివారం వనప్రవేశం జరుగుతుంది. భక్తుల కోసం ఐటీడీఏ ద్వారా చలువ పందిళ్లు, తాగునీటి వసతి, విద్యుత్ దీపాలను అలంకరించారు.

బైక్ ఢీకొట్టి మహిళ మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని నర్సాపూర్(పిఏ) గ్రామానికి చెందిన గొర్రె సమ్మక్క (55) వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్న క్రమంలో వెనకనుంచి వచ్చిన బైకు ఢీకొట్టింది. ఈ ఘటనలో సమ్మక్క తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయింది. ఆమెను ములుగు ఆసుపత్రికి తరలించగా మృతిచెందింది. ఆమె భర్త గతంలో మృతి చెందాడు. ఆమె కుమారుడు గొర్రె కృష్ణ చిన్న వయసులోనే గతంలో ప్రజా ప్రతిఘటన మోహన్ అన్న దళంలో వెళ్లగా ఎన్కౌంటర్‌లో మృతి చెందాడని, మిగిలిన ఇద్దరు కూతుళ్లు ఉన్నాని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత సంఘాలు కోరాయి.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం జీవంతరావు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండబోయిన శంకర్ మనువడు మొదటి పుట్టినరోజు వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో మంగళవారం జరిగింది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య7కుడు జక్కుల రేవంత్ యాదవ్, ఎస్టి సెల్ ములుగు మండల అధ్యక్షుడు దేవ్ సింగ్, యూత్ నాయకులు ప్రభు,చందు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల పట్ల ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామపంచాయతీని మంగళవారం ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది సందర్శించింది. వరదలు,అగ్ని ప్రమాదం,గుండె పోటు సమయాలలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డెమో చూపించి అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీవో ప్రసాద్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి, చంద్రుపల్లి మద్దులపల్లి పలుగుల గ్రామ కార్యదర్శులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే నేడు కాళేశ్వరం గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు.

అనాధ ఆడబిడ్డలకు అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

వినియోగించుకోవాలి : అయిలి మారుతి

నవతెలంగాణ-మహదేవపూర్

తల్లితండ్రిని కోల్పోయి అభాగ్యులైన అనాధ ఆడబిడ్డలకు, కులమతాలకతీతంగా సాంప్రదాయబద్ధంగా 18 సంవత్సరాలు నిండి ఉంటే వారి పెద్దల సమక్షంలో నిర్ణయించబడిన వివాహాలు చేస్తామని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి మంగళవారం ప్రకటన లో పేర్కొన్నారు. తామే పుస్తె మట్టెలు, బోలు, బీరువా, కూలర్, మిగతా సామాను, భోజనాలు కూడా తామే సమకూరుస్తామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో వివాహాలు జరిపిస్తామని తెలిపారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 93910757 67, 8185036527 లో సంప్రదించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని అనాధలకు మాత్రమే ఈ అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

దుమ్ము రాకుండా చూడాలి : కాంగ్రెస్ యూత్ నాయకుడు రాజుకుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఉరచేరువు నుంచి మానేరు బ్రిడ్జి వరకు మట్టి రోడ్డుపై దుమ్ము రాకుండా ఓసిపి అధికారులు ట్యాంకర్ ద్వారా నీళ్ల పట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లుపై ద్విచక్ర, ఇతర వాహనాలు,పశువుల వెళ్లడం ద్వారా విపరీతమైన దుమ్ము దూలి వస్తుందని, దీంతో ప్రజలు రోగాల బారిన పడటం, పంటలు దెబ్బతినడం జరుగుతుందన్నారు. ఓసిపి అధికారులు నీళ్ల పట్టే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
బుధవారం | ఫిబ్రవరి 12 2025 | www.navatelangana.com

క్షయ, టీబీ వ్యాధిని నిర్మూలించాలి

పీహెచ్‌సీ డాక్టర్ గుగులోతు రవి

నవతెలంగాణ-మరిపెడ



క్షయ టిబి వ్యాధిని నిర్మూలించాలని, దాని నివారణ కోసం అందరూ కృషి చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గూగులోతు రవి నాయక్ అన్నారు. మంగళవారం రోగులకు మందులు పంపిణీ చేశారు. క్షయ (టీబి)వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్ళే)39 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందన్నారు. ఎన్ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబీ నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స రూ.500 పారితోషికం, ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 85మందికి ప్రతి నెల టీబీత మందులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిదంగా మండలంలో టీబీని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

సీఐ రవి కుమార్

నవతెలంగాణ-బయ్యారం:



ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారం మంగళవారం మండలంలోని అలిగేరు, పాకాలేరు వాగులలో వెళ్లే దారులను మూసి వేయడం జరిగిందని గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ అన్నారు.. మండల పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అత్యాచారయత్నానికి పాల్పడ్డ వారిపై ఫోక్సో యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-చిన్న గూడూరు

క్రీడల పేరుతో గిరిజన అమ్మాయిలపై అత్యాచార యత్నానికి పాల్పడ్డ వ్యక్తులపై ఫోక్సో యాక్ట్ నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎడ్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాలోకి వెళ్తే చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి శివారు నూతన గ్రామపంచాయతీ మాంచ్యాతండాలో బాల బాలికలకు క్రీడలు నిర్వహించగా బస చేసిన బాలికలపై డీఎస్ రూప్లానాయక్ ఇంట్లో చొరబడి మద్యం సేవించి బాలికలపై నలుగురు వ్యక్తులు అత్యాచారయత్నానికి పాల్పడ్డారనేది పక్కా సమాచారం. కూత వేటు దూరంలో ఉన్న నర్సింహులపేట మండలానికి చెందిన విద్యార్థులను ఇక్కడ పడుకో పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ విషయం గత రెండు రోజుల నుంచి సోషల్ మాధ్యమాలలో విపరీతంగా చెక్కర్లు కొడుతుంది. ఈ సందర్భంగా గ్రామవాసి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మల్లయ్య మాట్లాడుతూ నరసింహుల పేట మండలం నుంచి విద్యార్థులను తీసుకువచ్చిన సదరు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శంకర్ బాధ్యతారహితంగా వహించినట్లు మల్లయ్య మంగళవారం విలేకరులకు వివరించారు. బాలికలు 100 కు ఫోన్ చేసి జరిగిన నష్టాన్ని వివరించగా స్థానిక ఎస్సై నామమాత్రంగా వ్యవహరించి కేసును బుట్టదాఖలు ప్రయత్నాలు చేస్తుందని మల్లయ్య మండిపడ్డారు. కేసును ఉన్నతాధికారులు బాధ్యతగా తీసుకొని విచారించి, అత్యాచారయత్నానికి పాల్పడ్డ ఆ నలుగురిని, విధుల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం వహించిన పీడీ శంకర్ పై కఠినమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల మండల, జిల్లా కేంద్రం లో నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

ఎక్సైజ్ వాహనాలు బహిరంగ వేలం పాట

నవతెలంగాణ-గూడూరు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు ఈనెల 13న వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుందన్నారు.. గురువారం ఉదయం 10 గంటలకు వేలం పాటలో పాల్గొనాల్సిందిగా తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల:



భార్య తో గొడవ పడి క్షణాకావేశంతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సీతంపేట పంచాయతీ గ్యామా తండా (మంగళితండా)లో మంగళ వారం చోటు చేసుకుంది. ఎస్సై ఎస్కే. రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బానోతు ధర్మా(48)అనే వ్యక్తి తన భార్య డబ్బులు ఎందుకు వృథాగా ఖర్చు పెడుతున్నావని అడుగగా భార్యతో గొడవ పడి తమ పంట చేనుకు వెళ్ళి అక్కడ ఉన్న ఫెన్సింగ్ రాయికి వైర్ తాడుతో ఉరి పెట్టుకోగా గమనించిన తల్లి భయంతో కేకలు వేయగా సమీప పొలాలలో పని చేస్తున్న వారు వచ్చి ధర్మాను ఇంటికి తీసుక వచ్చి సీపీఆర్ చేయగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పోటీ పరీక్షలకు ఎదుర్కొనేందుకు ధీటుగా విద్యార్థులు ఎదగాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్ :

అర్బన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సీ) ఫౌండేషన్, బ్రహ్మ సమాజ్ (శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ స్థాపించిన సంస్థ) సౌజన్యంతో మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో - వ్యవస్థాపకుడు, సైంటిస్ట్ మోహన్ గైడెన్స్ మేరకు పదవ తరగతి ఆల్-ఇన్-వన్ గైడ్స్, పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్, ఇంగ్లీష్ వ్యాకరణం, డిక్షనరీ, పెన్స్, రీజనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, అబ్దుల్ కలాం, వివిధ పుస్తకాలు విద్యార్థులకు, స్కూల్ లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసినట్లు ఫౌండేషన్ సేవ సైనికులు, సుమన్ రిస్క్ ఇన్విస్టిగేషన్ స్పెషలిస్ట్, నరేష్ సీనియర్



డేటా ఇంజనీర్ తెలియజేశారు. ఫౌండేషన్ సభ్యులు సుమన్, నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్, ఐఐటి, నీట్, మిగతా ముఖ్యమైన పోటీ పరీక్షల అవగాహనా, నాణ్యమైన చదువు, సమయం విలువ గూర్చి తెలియజేస్తూ, పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ 2010వ సంవత్సరం నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, అవకాశాలను అందిస్తూ, వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు. పాఠశాల సిబ్బంది నర్సింహారెడ్డి, గంగుల కమలాకర్, పీఈటీ రాజేందర్ కొమ్ము చందర్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఫౌండేషన్ పుస్తకాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

సీఐ టి.గణేష్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్ట ప్రకారం పీడీపీపీ, మైనింగ్ ఆక్ట్ లాంటి కఠిన మయిన సెక్షన్‌ల కింద కేసులు పెట్టడం, వాహనాలను కోర్టుకు జప్తు చేయడం జరుగుతుందని తొర్రూరు సీఐ టి.గణేష్ హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 100కు డయల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ గణేష్ హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణా ఆపాలి

సీఐ రాజ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-మరిపెడ



ఇసుక అక్రమ రవాణాచేస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, వెంటనే అక్రమ రవాణా ఆపాలని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరిపెడ, సీరోలు, చిన్నగూడూర్ మండలాల్లో ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు.ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్స్ కింద పీడీపీపీ యాక్ట్, మైనింగ్ యాక్ట్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.

900 కిలోల నల్ల బెల్లం, 200 కేజీల పటిక స్వాధీనం

9 ద్విచక్ర వాహనాలు, ఒక కారు సీజ్

తొర్రూరు ఇన్‌ఛార్జ్, ఎక్సైజ్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్

నవతెలంగాణ-తొర్రూర్



ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తొర్రూర్ డివిజన్ పరిధిలో దాడులు నిర్వహించినట్లు మంగళవారం తొర్రూర్ ఇన్‌ఛార్జ్ ఎక్సైజ్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గత ఐదు రోజులుగా దాడులు నిర్వహించి నాటు సారా, నల్ల బెల్లం, పట్టిక, విక్రయిస్తున్న 24 మంది వ్యక్తులపై 16 కేసులు నమోదు చేస్తూ 9 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, 900 కిలోల నల్ల బెల్లం, 200 కిలోల పట్టిక, 120 లీటర్ల నాటు సార స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొర్రూర్ ప్రాంతాన్ని గుడుంబా రహిత ప్రాంతంగా మార్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారని ప్రజలు సహకరించాలని కోరారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈదాడుల్లో ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఎస్సైలు ఎం.రవళి, ఎస్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం..

కేసు నమోదు

నవతెలంగాణ-డెస్క్



యువకుడిపై హత్యాయత్నం చేసిన వ్యక్తిపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని మీట్య తండాలో చోటు చేసుకున్నది. నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మీట్యా తండాకు చెందిన గుగులోతు రమేష్ (36)పై అదే తండాకు చెందిన బానోతు శంకర్ సోమవారం రాత్రి మీట్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని లైన్ తండా వద్ద హత్యాయత్నం చేసి పరారైనట్లు తెలిపారు. రమేష్ తలకు బలమైన గాయం కావడం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున రక్తపు మడుగులో పడి ఉండడాన్ని గమనించి స్థానికులు రమేష్‌ను జిల్లాలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడినుండి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పదునైన ఆయుధంతో తలపై విచక్షణ రహితంగా బాధడంతో ప్రస్తుతం రమేష్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు వెల్లడించారు. గాయపడిన రమేష్ బావమరిది బానోతు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు రమేష్ పై దాడి చేసిన బానోతు శంకర్‌పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

ఢిల్లీ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

ఫిబ్రవరి 28న సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఢిల్లీ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను చేపట్టనున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, తొర్రూర్ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింత నవీన్, ఏఐయుకేఎస్ డివిజన్ నాయకులు గజ్జి యాకయ్య, టీయూసీఐ జిల్లా నాయకులు తండా నరేష్, సురేందర్, యాకయ్య, రాజు, వెంకన్న, రామూర్తి, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | ఫిబ్రవరి 12 2025 | www.navatelangana.com

మారమ్మ పండుగకు పరుపాటి ఆర్థికసాయం..

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని మైదారం గ్రామంలో జరగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాల్లో భాగంగా మారమ్మ పండుగకు మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాసరావు రెడ్డి రూ.యాభై వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలారం గ్రామంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి గ్రామ దేవతలను పూజించుకోవాలన్నారు. దుర్గమ్మ తల్లి పండుగ సంబరాలు అంబరాన్ని అంటేలా చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకన్న, లేతాకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, అమ్మిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో.. దీన్ దయాల్ వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



21వ డివిజన్ ఎల్బీనగర్‌లో మంగళవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా హరి శం కర్ మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన గొప్ప నాయకుడు దీన్‌దయాల్ అన్నారు. ప్రభుత్వ పథకాల తొలి ప్రయోజనం అట్టడుగు వ్యక్తికి చేకూరాలన్న, అంత్యోదయ భావన రూపొందించిన పేదల పక్షపాతిగా, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ఠ పునాదులు వేసిన వ్యక్తి దీన్ దయాల్ అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కపిలవాయి రవీందర్, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, ఎరుకల రఘునారెడ్డి, పార్ల ఆనంద్, పోలెపాక మార్టిన్ లూథర్, అజయ్, రాకేష్, శ్రీనివాస్, కపిల్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో గల శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం లో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లికి చెందిన కీ.శే నాంపల్లి ముత్తమ్మ జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు కుమారస్వామి -దేవక్క ఆలయ పునర్నిర్మాణానికి రూ.20,116లు, అదే గ్రామానికి చెందిన గుండమాల వెంకటస్వామి- వినోద దంపతులు రూ.5116లు, అలాగే అదే గ్రామానికి చెందిన పల్లకొండ పోశాలు-సారమ్మలు రూ.10,116, మండలం లోని గోపనపల్లికి చెందిన ముంజాల సారయ్య-సుజాత దంపతులు రూ.5116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

అర్చకుడిపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రంగారెడ్డి జిల్లాలోని చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకుడైన రంగరాజన్ పై దాడి చేసిన రామ రాజ్య స్థాపన సంస్థ స్థాపించిన వీర రాఘవరెడ్డిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయమైన బాలాజీ దేవస్థాన ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న రంగరాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇట్టి దాడిపై ఖండించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ జంగిలి భాస్కర్, వివిధ సంఘాల నాయకులు వల్లందాస్ లక్ష్మణ్, నకిరేకంటి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి:



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాలకు సంబంధించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 స్టేజ్-1, ఆర్వో, ఏఆర్వో, స్టేజ్-2 ఆర్వో లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టేజ్-1 లో రెండు నుండి మూడు గ్రామ పంచాయతీలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఆర్వోలు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, విత్ డ్రా, గుర్తులు కేటాయించడం జరుగుతుందని, టీవోటీలు తెలియజేయడం జరిగిందని చెప్పారు. అలాగే స్టేజ్-2లో ఆర్వోలు వారికి కేటాయించిన గ్రామాలకు ముందు రోజే చేరుకుని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించి గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవలసి ఉంటుందని, టీవోటీలు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మూడు మండలాల ఎంపీడీవోలు శంకర్‌నాయక్, కిషన్, వెంకటరమణ, టీవోటీలు శ్రీనివాస్, సురేష్‌బాబు, కృష్ణమూర్తి, ముంజేందర్ రెడ్డి, ఏపీఆర్ చార్యులు, ఆయా మండలాల ఎంపీవోలు శ్రీనివాస్, ప్రకాష్, ధనలక్ష్మి, ఆర్వోలు, ఏఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరికి నాయకుల పరామర్శ



నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా మంగళవారం పర్వత గిరి పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ మండలంలోని తూర్పు తండా, మాల్యా తండా, భట్టు తండా, మూడెత్తులతండా, గుగులోతుతండా మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్, సీనియర్ నాయకులు రవి, బోడ భిక్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



మాజీసర్పంచ్, నాయకుల పరామర్శ..

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మాజీ ఎమ్మెల్యే రమేష్‌ను మంగళవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు రంగు కుమార్, వర్ధన్నపేట వీరన్న, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీలు దబ్బెట యాలాద్రి, కుడికాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి..

సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు.

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూరు పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 15వ తేదీన జరగబోయేటువంటి బంజారాల ఆరాధ్య దైవం, బాల బ్రహ్మచారి సద్గురు శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించేటువంటి శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ టీక్యా తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబు జిల్లాలో ఉన్నటువంటి యావత్ బంజారాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానం, వారి మార్గదర్శకత్వం గిరిజన బంజారాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వారు బోధించిన సిద్ధాంతం బంజారాలకు ఎంతో ఉపయోగకరమని, గిరిజనుల సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి తక్షణమే ఒక ఎకరం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఉద్యోగస్తులకు పూర్తి స్థాయి సెలవు కేటాయిస్తూ క్యాలెండర్ ఇయర్‌లో చేర్చాలన్నారు. అదేవిధంగా అనేక సమస్యల్లో ఉన్న బంజారాలకు ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో పవన్, నవీన్, అఖిల్ ,భోజన, యాకీ, కిమే, తార, తదితరులు పాల్గొన్నారు.